**పాలిటిక్స్‌లోకి రండి..**

రాజకీయ వారసత్వం లేని యువతకు ప్రధాని మోదీ పిలుపు

కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ(ఎస్పీ)లపై ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకపడ్డారు. ఆ రెండు పార్టీలు వారసత్వ రాజకీయాలకు (నెపోటిజం) పాల్పడుతున్నాయని ధ్వజమెత్తారు. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో రూ.6,700 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను


మిగతా 2లో..

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**సీఎం రేవంత్ చేతికి 317 జీవో కమిటీ నివేదిక**

కేసీఆర్ ప్రభుత్వంలో 317 జీవో ఎన్నో వివాదాలకు కారణమైంది. స్కూళ్లలో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు రోడ్డెక్కి నిరసనలు చేపట్టారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. ఎన్నికల సమయంలో 317 జీవో బాధితులకు అండగా ఉంటామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం, అధికారం చేపట్టాక సమస్య పరిష్కారం కోసం

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 21 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 164 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 05:59 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## తెలంగాణను ట్రిలియన్ డాలర్లకు మార్చడమే
# మా లక్ష్యం

**ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ గచ్చిబౌలిలో ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఐఎస్‌బీ ప్రాంగణంలో రేవంత్‌రెడ్డి మొక్కను నాటారు. ఐఎస్‌బీ విద్యార్థులు కొత్త ఇండియాకు అంబాసిడర్లు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్లకు మార్చడమే తమ లక్ష్యమని.. హైదరాబాద్‌ను 600 బిలియన్ డాలర్ల నగరంగా మార్చాలన్నారు. అంతర్జాతీయ నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని తెలిపారు. హైదరాబాద్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతామని.. స్కిల్, స్పోర్ట్స్ వర్సిటీలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతోమంది నాయకులు మనందరికీ ఆదర్శమన్నాని, నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నామన్నారు. ఒక్కోసారి నాయకులు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం అన్నీ త్యాంగ చేయాలన్నారు. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలన్నారు. ముఖ్యంగా

మిగతా 2లో..

## 29 జీవోను ఉపసంహరించుకోవాలి

సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ



పంతాలు.. పట్టింపులకు పోకుండా 29 జీవోను ఉపసంహరించుకోవాలని, రేపు పరీక్షలని తెలిసి కూడా ఈరోజు కూడా ఆందోళనను కొనసాగిస్తున్నారంటే అర్థం చేసుకోండి, నిరుద్యోగులంతా మీ కుటుంబ సభ్యులుగా భావించి వారి ఆవేదనను అర్థం చేసుకోండి, గ్రూప్ 1 పరీక్షలను రీషెడ్యూల్ చేయండని కేంద్రం మంత్రి బండి సంజయ్ అన్నారు. 29జీవో వల్ల గ్రూప్ 1 పరీక్షల్లో 5003 మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థులు అనర్హలయ్యారని, 563 పోస్టులకు గుండుగుత్తగా 1:50 చొప్పున అభ్యర్థులను

మిగతా 2లో..

## గ్రూప్ 1 మెయిన్స్‌కు
# సర్వం సిద్ధం

### నేటి నుంచి 27 వరకు గ్రూప్ 1 పరీక్షలు



ప్రత్యేక తెలంగాణలో నిరుద్యోగుల కల సాకారమైన సమయం ఆసన్నమైంది. పదేళ్ల కేసీఆర్ పాలనలో జరగని గ్రూప్ 1 పరీక్షలు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరగబోతున్నాయి. ఉమ్మడి ఆంధ్రాలో 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించింది. మళ్లీ ఇన్నాళ్లకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జరిపేందుకు సిద్ధమైంది. నేటి నుంచి 27 వరకు గ్రూప్ 1 పరీక్షలు జరగబోతున్నాయి. మొత్తం 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో 46 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి

మిగతా 2లో..

## ఢిల్లీని కమ్మేస్తున్న పొగ, కాలుష్యం..

ఢిల్లీ వాసులకు దీపావళికి ముందే కష్టకాలం మొదలైంది. ప్రతి ఏడాది చలికాలంలో ఢిల్లీ వాసులు తీవ్ర వాయు కాలుష్యంతో ఇబ్బందులు పడుతుంటారు. అయితే ఈ ఏడాది మరింత ముందుగానే ఢిల్లీలో వాయు కాలుష్యం పెరిగిపోయింది. దీపావళి పండుగకు ముందే ప్రమాద

మిగతా 2లో..

## అనుమతులు ఉన్న వారు భయపడాల్సిన అవసరం లేదు

### కూల్చివేతలపై తప్పుడు వార్తలు

### కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన

హైదారబాద్ లో ఆక్రమణల కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన చేసింది. అనుమతులు ఉన్న వారు భయపడాల్సిన అవసరం లేదని ట్వీట్ చేశారు. చట్టబద్ధంగా చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉన్న అన్ని రియల్ ఎస్టేట్ వెంచర్లు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. సరస్సులు, చెరువుల సమీపంలో అన్ని అనుమతులున్న నిర్మాణాలను కూడా కూల్చివేస్తారని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉన్న ఏ నిర్మాణాన్ని కూల్చివేయబోమని తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైడ్రా ఈ ఆదేశానికి ఖచ్చితంగా కట్టుబడి ఉంటుందని ట్విటర్ వేదికగా వెల్లడించింది. హైదరాబాద్ లోని బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ పరిధిలో ఆక్రమణలకు గురైన నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. హైడ్రామా కూల్చివేతపై కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నక్రమంలో హైడ్రా వివరణ ఇచ్చింది.



## కెనడాలో హిందువులకు రక్షణపై భారత సంతతి ఎంపీ ఆందోళన

### ప్రధాని ట్రూడోకు విజ్ఞప్తి

కెనడాలో హిందువులకు ఆపద పొంచి ఉందని అక్కడి భారత సంతతికి చెందిన ఎంపీ చంద్ర ఆర్య ఆందోళన వ్యక్తంచేశారు. కెనడాలో ఖలిస్థానీ ఉద్యమం పేరుతో జరుగుతున్న అనేక పరిణామాలనే ఆయన అందుకు కారణంగా చూపించారు. కెనడాలో ఉంటున్న హిందువులంతా ఇప్పుడు తమ రక్షణ కోసం ఆందోళన చెందుతున్నారని చంద్ర ఆర్య కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో దృష్టికి తీసుకెళ్లారు. ఆందోళన చెందుతున్న వారిలో తాను కూడా ఉన్నానని తెలిపారు. ఇకనైనా ఖలిస్థానీ సంఘాల



## ఐఏఎస్ ప్రశాంతికి పోస్టింగ్ ఇచ్చిన ఏపీ సర్కార్

### తెలంగాణ నుంచి ఏపీకి వచ్చిన అధికారిణి

ఐఏఎస్ అధికారిణి ప్రశాంతికి ఏపీ సర్కార్ పోస్టింగ్ ఇచ్చింది. తెలంగాణ నుంచి ఏపీకి వచ్చిన ఐఏఎస్ అధికారుల్లో ప్రశాంతి ఒకరు. ఈ మేరకు అటవీ, పర్యావరణ శాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

## హైదరాబాద్ నుంచి యాద్రాద్రి వరకు
# ఎంఎంటీఎస్ సర్వీసులు

### కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ను స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో నిర్మాణం చేశామన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి తెలంగాణకు రైల్వేల విషయంలో అన్యాయం జరిగిందన్నారు. నూతన రైల్వే లైన్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే హైదారాబాద్ లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగుడతోపాటు అదనంగా చర్లపల్లిని నాలుగో నూతన రైల్వే స్టేషన్ గా

మిగతా 2లో..



# ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

### మూసీ బాధితులకు సీఎం రేవంత్ ఏం న్యాయం చేశారు

### మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఒక్క ఇల్లు అయిన కట్టించారా

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**

తెలంగాణ ముఖ్యమంత్రి పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటికీ రైతులకు సమయానికి రైతు బంధు రావడం లేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సకాలంలో రైతు బంధు విడుదలయ్యేదని గుర్తుచేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే వృద్ధులకు పెన్షన్ పెంచుతామని చెప్పారు కానీ ఆ 4వేల పెన్షన్ మాట దగానే అయిందని ఆరోపించారు. తులం బంగారం విషయంలో దగాకు పాల్పడ్డారన్నారు. రేవంత్ రెడ్డి మోసాలను అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని చెబుతూ అందుకే ఆయన ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల

మిగతా 2లో..



# కార్యకర్తలను వేధిస్తే ఊరుకునేది లేదు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

ఫార్మా కంపెనీ కడితే కట్టు%ా% లేకపోతే కాంగ్రెస్ పార్టీ రైతులకు తిరిగి భూములను ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బొంగళూరు ప్రమిద కన్వెన్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దసరా సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్, జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,ఎమ్మెల్యే సబితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రవేశ పెట్టిన రిజర్వేషన్లు అమలు చేయండని అన్నారు. కార్యకర్తలను వేధిస్తే ఊరుకునేది లేదని, అవినీతి ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటం చేద్దామన్నారు. బతుకమ్మ చీరలు,రుణమాఫీ కాలే ఈ సారి దసరా పండుగ దసరా లాగానే లేదని, ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇది పరిస్థితి అని కేటీఆర్ మండిపడ్డారు. రెండు పంటలకు కాదు మూడు పంటకు రుణమాఫీ అన్నాడు%ా%ఇప్పుడు ఒక్క పంటకే ఇవ్వలేదని, నాట్లకు కాదుగా కోతలకు కూడా రైతులకు 10 వేలు కూడా వేయకుండా పోయిందన్నారు. రైతుల తరపున పోరాటం చేస్తుంది మేము అని, మిగతా పార్టీలు ఇబ్రహీంపట్నం లో కమ్యూనిస్ట్ పార్టీ, రైతు సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రాహుల్ గాంధీ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఏమైందిని ప్రశ్నించారన్నారు. అంతేకాకుండా..'రిజర్వేషన్ కోటలో అవకతవకలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పెద్ద పెద్ద నాయకులతోనే కొట్లాడినం,ఈ చిన్న నాయకులతో కొట్లాడడం మాకు కొత్త కాదు. పండుగలకు ఎలాంటి తోఫాలు ఇవ్వలేదు. ఇంట్లో ఇద్దరు ఉంటే ఇద్దరికి పింఛన్ ఇస్తా అని హామీ ఇచ్చి నెరవేర్చే లేదు. అడిగితే ఉచిత బస్సు లని అనడం ఎండని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క మంచిపని చెప్పలని అన్నారు. నేను గుంపు మెస్త్రీ అని చూపిన రేవంత్%ా%. కూల్చే మేస్త్రీ అయింది. కాంగ్రెస్ పార్టీని అన్ని



విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి%ా% ఈ రాష్ట్రం కేసీఆర్ ను కోరుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో, బడులలో కనీస సౌకర్యాలు తీర్చడానికి డబ్బులు లేవు. మూసీ ప్రక్షాళనకు కోట్లు ఖర్చు చేయడం ఏంటని అడిగారు. మా ఇండ్లు కూర్చు%ా%.ఒప్పుకుంటాం.. పేదల ఇండ్లు కూర్చకు. 2015లో ఫార్మా సిటీ ఏర్పాటు కు శ్రీకారం చుట్టడం జరుగింది%ా%14వేల ఎకరాలు సేకరించడం జరిగింది. ఫార్మా సిటీ లో భూములు కోల్పోయిన రైతులకు భూములు తిరిగి ఇయ్యాలి. భూ సేకరణ చట్టం ప్రకారం భూమిని తీసుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి రావడం జరిగింది. రాష్ట్రంలో సకల జనుల ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయింది. ' అని కేటీఆర్ అన్నారు.

## 'రైతు భరోసా' ఎగవేతపై
# నిరసనల వెల్లువ

### రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

### మండల కేంద్రాల్లో రైతులతో కలిసి రాస్తారోకో

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం**

రైతుభరోసా పథకంలో పంట సాయం అందించకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. మహబూబాబాద్‌లో జరిగిన ధర్నాలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఎకరాకు రూ.10 వేలు ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పి ఏడాది కావొస్తున్నా అతీగతీ లేదన్నారు. డోర్నకల్‌లో జరిగిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్, ఖిలావరంగల్‌లోని పడమరకోటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్లకార్డులతో నిరసన తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో నిర్వహించిన ధర్నాలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి,

మిగతా 2లో..



# గ్రూప్ 1 మెయిన్స్‌కు సర్వం సిద్ధం

సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. బయోమెట్రిక్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించింది ప్రభుత్వం. పరీక్షా కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. గ్రూప్ 1 పరీక్షలను వాయిదా వేయాలని కొందరు అభ్యర్థులు, ప్రతిపక్ష నేతలు నిరసనలకు దిగిన నేపథ్యంలో భారీ బందోబస్తు నడుమ వీటిని పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని కేంద్రాల దగ్గర పరీక్ష పూర్తయ్యే వరకు భద్రత కట్టుదిట్టం చేశారు. ఆ సమయంలో 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు విధించారు. పరీక్షా కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రూప్ 1 పరీక్షలు జరిపింది లేదు. పదేళ్లు పాలించిన కేసీఆర్ ఉద్యోగాల భర్తీపై దృష్టి సారించలేదని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో జరుగుతుంటే గులాబీ నేతలు ఓర్వలేకపోతున్నారని హస్తం నేతలు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంతోమంది నిరుద్యోగులను పొట్టనపెట్టుకున్నారని, ఇప్పుడు నిరసనల పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఫైరవుతున్నారు. బీఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మొద్దని, ప్రభుత్వంపై కుట్రలు చేస్తోందని అంటున్నారు కాంగ్రెస్ నాయకులు. కాగా తెలంగాణలో 13 ఏళ్ల తర్వాత గ్రూప్ 1 పరీక్షలు జరగబోతున్నాయి. అయితే, కొందరు మాత్రం వాయిదా వేయాలని పట్టుబట్టారు. ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గలేదు. దీంతో ప్రతిపక్షాలు ఆందోళనలకు దిగడంతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గ్రూప్ 1 పరీక్షపై బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై లేనిపోని అనుమానాలు సృష్టిస్తున్నాయని అన్నారు. అభ్యర్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని, బీసీ బిడ్డగా, తాను భరోసా ఇస్తున్నానని చెప్పారు. సెలక్షన్ ప్రక్రియలో ఎక్కడా రిజర్వుడు కేటగిరీకి అన్యాయం జరగదని స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వం నుంచి ఇస్తున్న భరోసాగా తెలిపారు. జీవో 29తో నష్టం అనేది అపోహ మాత్రమేనని, బీజేపీ ఏ ముఖం పెట్టుకుని ధర్నాలు చేస్తోందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నియామకాల పేరుతోనే అధికారంలోకి వచ్చిందని, పదేళ్లలో టీఎస్‌పీఎస్సీ నుండి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో పట్టుమని 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. ఇంటర్ ఫలితాలు కూడా చక్కగా ఇవ్వలేని మీరు మా గురించి మాట్లాడుతారా అంటూ ఫైరయ్యారు. ఇక బండి సంజయ్ తీరుపై మండిపడ్డ మహేష్ గౌడ్, కేంద్రంలోని బీజేపీ హయాంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. మీరు కూడా నిరుద్యోగుల గురించి మాట్లాడడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. పది నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన కాంగ్రెస్ కమిట్‌మెంట్ అర్థం చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క గ్రూప్ 1 ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని, ఇన్నాళ్లూ ఉద్యోగాలు ఇవ్వని వారు ఇప్పుడు రోడ్లెక్కి ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శలు చేశారు మహేష్ కుమార్ గౌడ్.



## తెలంగాణను ట్రిలియన్ డాలర్లకు మార్చడమే మా లక్ష్యం

సిగ్గు పడకుండా ప్రజలతో మమేకం కావాలని చెప్పారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఉన్నవారంతా తెలంగాణతోపాటు దేశానికి అంబాసిడర్లు అన్నారు. తెలంగాణను ఒక ట్రిటియన్ డాలర్ల జీడీపీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నారు. హైదరాబాద్‌ను 600 బిలియన్ డాలర్ల నగరంగా ఉండాలన్నారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో పోల్చలేనని, న్యూయార్క్, లండన్, పారిస్‌తో పోల్చాలనుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని ప్రతి భాగానికి తీసుకెళ్లడంతో మీరంతా 2 నుంచి 3 ఏళ్లు ఇక్కడే పనిచేయాలన్నారు. ఇక్కడి ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చన్నారు. కానీ మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్ అందిస్తుందన్నారు. దురదృష్టవశాత్తు ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకాలు గెలవలేకపోయిదని, రానున్న కాలంలో అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. వ్యాపారల్లో రాణిస్తున్న వారంతా ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని, భవిష్యత్తులో మీరంతా ఎక్కడికెళ్లినా హైదరాబాద్, తెలంగాణ గురించి మాట్లాడాలని కోరారు.



## కెనడాలో హిందువులకు రక్షణపై భారత సంతతి ఎంపీ ఆందోళన

నుండి హిందువులకు పొంచి ఉన్న ముప్పును గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన జస్టిన్ ట్రూడోకు విజ్ఞప్తి చేశారు. కెనడాలో ఉంటున్న హిందువులంతా ఇప్పుడు తమ రక్షణ కోసం ఆందోళన చెందుతున్నారని చంద్ర ఆర్య కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో దృష్టికి తీసుకెళ్లారు. ఆందోళన చెందుతున్న వారిలో తాను కూడా ఉన్నానని తెలిపారు. ఇకనైనా ఖలిస్థానీ సంఘాల నుండి హిందువులకు పొంచి ఉన్న ముప్పును గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన జస్టిన్ ట్రూడోకు విజ్ఞప్తి చేశారు. గత వారం తాను ఎడ్మంటన్ లో జరిగిన ఒక హిందూ కార్యక్రమంలో పాల్గొన్నాను. అక్కడ ఖలిస్థాని సంఘాల నేతలు భారీ సంఖ్యలో చేరుకుని తనకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. ఆ సమయంలో కెనడా జాతీయ పోలీసు సంస్థ అయిన రాయల్ కెనడీయన్ మౌంటెడ్ పోలీసు అధికారులే తనకు భద్రత కల్పించారని చంద్ర ఆర్య తెలిపారు. అందుకే కెనడాలో ఖలిస్థానీల నుండి హిందువులకు ప్రమాదం ఉందని చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపీ చంద్ర ఆర్య ఎక్స్ వేదికగా ఒక వీడియో పోస్ట్ చేశారు. ఆ వీడియోతో పాటు ఒక భారీ సందేశాన్ని కూడా జతపరిచారు. గతేడాది జూన్ లో కెనడాలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తరువాత ఆ దేశంలో హిందువులకు, ఖలిస్థానీలకు మధ్య తీవ్ర విబేధాలు నెలకున్నాయి. అదే సమయంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కూడా నిజ్జర్ హత్య వెనుక భారత దౌత్యవేత్తల పాత్ర ఉందని ఆరోపించడం ఈ వివాదాన్ని మరింత ముదిరేలా చేసింది. కెనడా ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్.. కెనడాలో పనిచేస్తోన్న తమ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించుకుంది. అలాగే ఇండియాలో పనిచేస్తోన్న కెనడా దౌత్యవేత్తలను కూడా దేశం విడిచివెళ్లాల్సిందిగా ఆదేశించింది. ఇప్పటికే కెనడా గడ్డపై జరుగుతున్న ఖలిస్థానీ ఉద్యమాన్ని ఆ దేశ ప్రభుత్వం పెంచిపోషిస్తోందని భారత్ ఆగ్రహంగా ఉంది. దానికితోడు తాజాగా జరుగుతున్న ఈ వరుస పరిణామాలతో ఇండియా – కెనడా మధ్య దౌత్యపరమైన సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి.

## హైదరాబాద్ నుంచి యాద్రాద్రి వరకు ఎంఎంటీఎస్ సర్వీసులు

రాబోతుందని తెలిపారు. దీనికారంగా హైదారాబాద్ లో ట్రాఫిక్ తగ్గుతుందని తెలిపారు. ప్రధాని నేతృత్వంలో ఈ రైల్వే స్టేషన్ ను తక్కువ సమయంలో నిర్మించామని తెలిపారు. ఇప్పటికే 98 శాతం పూర్తి అయ్యిందని తెలిపారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ను 430 కోట్ల రూపాయాలు ఖర్చు చేసి నిర్మించామన్నారు. రైల్వే ట్రాక్ నిర్మాణంతో పాటు కొత్త టెక్నాలజీతో అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. దివ్యాంగులకు, వృద్దులకు మెట్లు ఎక్కడానికి ఎస్కలెటర్లు, లిఫ్ట్ లు ఏర్పాటు చేశామన్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి వెళ్ళడానికి కనెక్టివిటీ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. భరత్ నగర్, మహాలక్ష్మీ నగర్ వైపున 80 అడుగుల మేర రోడ్లు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం మాష్టర్ ప్లాన్ తయారు చేసిందని, వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి స్థాయిలో ఇక్కడనుండి రోడ్లు కనెక్టివిటీ ఉంటేనే ఉపయోగం ఉంటుందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రమాదాలు జగకుండా ఉండేందుకు ప్రధాని నరేంద్రమోడీ రైల్వే కవచ్ వ్యవస్థను తెలంగాణలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టామని తెలిపారు. ఇందుకోసం ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వందేభారత్ రైళ్లు డిల్లీ తర్వాత తెలంగాణలోనే ఎక్కువగా ఉన్నాయన్నారు. త్వరలో వందే భారత్ ట్రెయిన్ లలో స్లీపర్ కోచ్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను, 429 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ను, 430 కోట్లతో చర్లపల్లి రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 521 కోట్లతో రైల్ మ్యానుఫాక్చర్ యూనిట్ ను ప్రారంభించామన్నారు. 346 కిలోమీటరు మేరకు తెలంగాణలో రైల్వే లైన్లు నిర్ణయించామన్నారు. 369 కిలోమీటర్ల మేర సింగిల్, డబుల్ లైన్లను నిర్ణయించామన్నారు. త్వరలోనే యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ హరీష్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. సిగ్గులేకుండా మల్లన్నసాగర్ నిర్వాసితులకు కేసీఆర్ అన్యాయం చేశారని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, మూసీ బాధితులకు సీఎం రేవంత్ ఏం న్యాయం చేశారన్నారు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2013 భూ సేకరణ చట్టం కాంగ్రెస్ పార్టీ తెచ్చిందని, కాంగ్రెస్ తెచ్చిన భూ చట్టం కంటే మెరుగైన సహాయం మేము చేశామన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఒక్క ఇల్లు అయిన కట్టించారా అని సీఎం రేవంత్ మాట్లాడుతున్నారని, ఒక్క గజ్వేల్ లోనే 3 వేలకు పైగా ఇల్లు కట్టి మేము నిర్వాసితులకు ఇచ్చామన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులపై కాంగ్రెస్ నేతలు కపట ప్రేమ చూపిస్తున్నారని, మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్, 25 వేల రూపాయలు ఖర్చుకు ఇస్తున్నామని సీఎం రేవంత్ గొప్పలు చెబుతున్నారన్నారు హరీష్ రావు. మల్లన్న సాగర్ భూ సేకరణ చేసినప్పుడు పాత ఇంటికి రెండింతలు నష్ట పరిహారం ఇచ్చామని, దీని కోసం 694 కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు. ఇంటి యజమాని, భార్యకు 7 లక్షల 50 వేలు ఉపాధి కోసం ఇచ్చామని, ఇంట్లో 18 ఏళ్ళు దాటిన పెళ్లికాని వారికి ఉపాధి కోసం 5 లక్షల రూపాయలు ఇచ్చామన్నారు హరీష్ రావు. అందరికి ఇల్లు కట్టి ఇచ్చాము%ొ%పెళ్లి కాని వారికి కూడా 250 గజాల స్థలం ఇచ్చామని, ఖర్చులకు 30 వేల నుంచి 50 వేల రూపాయలు ఇచ్చామన్నారు. గజ్వేల్ నడిబొడ్డున డబుల్ రూమ్ ఇల్లు కట్టి ఇచ్చామని, మూసీ బాధితులకు కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు రేవంత్ ఇచ్చి గొప్పలు చెబుతున్నారన్నారు. అంతేకాకుండా..'నీకు దమ్ముంటే గజ్వేల్ లో కేసీఆర్ ఇండ్లు కట్టిచ్చినట్టు కట్టివ్వాలి. గచ్చిబౌలిలో 50ప్ ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గచ్చిబౌలిలో మూసి బాధితులకు 250 గజాల ఇల్లు కట్టి ఇవ్వాలి రేవంత్. ముంపు గ్రామాలకు 2 వేల కోట్లు ఇచ్చారు కేసీఆర్.. ఇంకో 200 కోట్ల రూపాయలు బాకీ ఉండొచ్చు.. మేము 90 శాతం



చేసినం నువ్వు మిగిలిన 10 శాతం చెయ్యి మరి.. మీరు ఇంకొన్ని కలిపి ముంపు బాధితులకు ఇవ్వండి మేము వద్దన్నమా..? మీరు సహాయం చేస్తే నేనే వచ్చి మీకు సన్మానం చేస్తా.. కాంగ్రెస్ వచ్చి ఏడాది అయ్యింది%ొ% మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా..? మోసం, దగా, గోబెల్స్ ప్రచారాలు కాంగ్రెస్ పార్టీవి.. ప్రజలు మమ్మల్ని కాదని మీకు అవకాశం ఇచ్చారు..మీరు బాగా పని చేయండి.. ఆ రోజు మల్లన్నసాగర్ ప్రాజెక్టును అడ్డుకున్నారు.. ఈ రోజు మల్లన్నసాగర్ నిర్వాసితులపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు.. మీ సొల్లు వాగుడు బంద్ చేయండి..' అని హరీష్ రావు అన్నారు.

## పాలిటిక్స్‌లోకి రండి..

ప్రారంభించి మాట్లాడుతూ ప్రధాని మోదీ.. ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. వారణాసి అభివృద్ధిని పక్కనపెట్టి ఆ రెండు పార్టీలు వారసత్వ రాజకీయాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. రాజకీయ వారసత్వం లేని యువకులు రాజకీయాల్లోకి రావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ఉంటూ వారు దేశాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. వారసత్వ రాజకీయాల కారణంగా దేశ యువతకు తీరని నష్టం కలిగిందని ప్రధాని మోదీ ఆరోపించారు. పదేళ్ల క్రితం వరకు వారణాసి అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేదని.. ఇప్పుడు ఆ పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. యూపీ, ఢిల్లీలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఎస్పీ వారణాసిని ఎందుకు పట్టించుకోలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. భవిష్యత్తులోనూ వారణాసి అభివృద్ధికి కాంగ్రెస్, ఎస్పీలు ప్రాధాన్యత ఇవ్వబోవని అన్నారు. సబ్‌కా వికాస్ లక్ష్యంతో బీజేపీ ప్రభుత్వాన్ని నడుపుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు వసతులు పెంచేందుకు దేశంలో కొత్త రహదారులు, రైల్వే ట్రాక్‌లు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నట్లు గుర్తుచేశారు. పట్టణాభివృద్ధి అంటే వారణాసి గుర్తుకు వచ్చేలా.. ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి గత మూడు పర్యాయాలు ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నిక కావడం తెలిసిందే. వారణాసి ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని మోదీ..

## సీఎం రేవంత్ చేతికి 317 జీవో కమిటీ నివేదిక

కేబినెట్ సబ్ కమిటీ వేసింది. తాజాగా, ఆ కమిటీ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీకి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షత వహించారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ వ్యవహరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు నిష్ణాతులైన మేధావులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలను సేకరించారు. వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా అప్లికేషన్స్‌ను స్వీకరించి సమస్య పరిష్కారం అయ్యేలా రిపోర్ట్ సిద్ధం చేశారు. తుది నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అందజేశారు. ఈమధ్య 317 బాధితులను గాంధీ భవన్‌కు పిలిచి మాట్లాడారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 317 జీవో తీసుకొచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పలు కారణాల వల్ల సమస్య పరిష్కారం వాయిదా పడిందని, కమిటీ అనేక అంశాలపై అధ్యయనం చేస్తోందని అన్నారు. ఇది జరిగిన కొద్ది రోజులకే తుది నివేదికను సిద్ధం చేసి సీఎంకు అందించింది కేబినెట్ సబ్ కమిటీ. కేసీఆర్ పాలనలో కొత్త జోన్ల వ్యవస్థ అమల్లోకి వచ్చాక, కొత్త జిల్లాలకు, జోన్లకు, మల్టీ జోన్లకు ఉద్యోగులను సర్దుబాటు చేశారు. ఈ క్రమలోనే 2021 డిసెంబర్ 6న 317 జీవోను జారీ చేశారు. దీనివల్ల పాత జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలోని ఉద్యోగులు, కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలో తాము కోరుకున్న చోటకు వెళ్లే ఆప్షన్ ఇచ్చారు. సీనియారిటీ కండిషన్ పెట్టారు. దివ్యాంగులు, వితంతువులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారికి కొంత వెసులుబాటు కల్పించారు. అయితే, దీనివల్ల స్థానికత సమస్య ఏర్పడింది. గతంలో సొంత జిల్లా నుంచి వేరే జిల్లాకు బదిలీ అయితే, కొన్నాళ్లకైనా సొంత జిల్లాకు వెళ్తామన్న ఆలోచన చేసేవారు ఉద్యోగులు. కానీ, 317 జీవోతో పర్మినెంట్‌గా కొత్త జిల్లాలకు వెళ్లాల్సి వస్తుందని, సొంత ఏరియాల్లో కాకుండా పరాయి జిల్లాల్లోనే బతకాల్సి వస్తుందని ఉద్యోగులు నిరసన బాట పట్టారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

## ఢిల్లీని కమ్మేస్తున్న పొగ, కాలుష్యం..

ఘంటికలు మోగిస్తోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ తక్కువగా ఉన్నట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. తాజాగా ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 334గా నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. చలి తీవ్రత పెరగడం, వాయు వేగం తగ్గడంతో ఢిల్లీ, చుట్టు పక్కల ప్రాంతాల్లో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి తగ్గిపోతోంది. పంజాబ్, హర్యానాలో పంట వ్యర్థాల దహనం వల్ల రాజధాని నగరం ఢిల్లీని పొగ అలిమేస్తోంది. దీంతో రాజధాని ప్రాంత ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. కళ్ళ మంటలు, గొంతు నొప్పి, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

## 29 జీవోను ఉపసంహరించుకోవాలి

ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ మొత్తం పోస్టుల్లో 354 రిజర్వ్ పోస్టులు.. 29 జీవోవల్ల ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన రిజర్వ్.. అభ్యర్థులను సైతం రిజర్వ్ కేటగిరీలో చేర్చడం అన్యాయమన్నారు. ఈ జీవోవల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులు 1:50 చొప్పున అర్హత సాధిస్తే%ొ%. ఓసీ వర్గాలు 1:65 శాతం మేరకు అర్హత సాధించారని, జీవో నెంబర్ 29 రాజ్యాంగ స్ఫూర్తికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు వ్యతిరేకమన్నారు. గ్రూప్ 1 అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని, గ్రూప్ 1 పరీక్షలను రీషెడ్యూల్ చేయకుంటే ఆత్మహత్యే శరణ్యమని వాపోతున్నారన్నారు బండి సంజయ్.. 29 జీవో వల్ల రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్ల వ్యవస్థనే రద్దు చేయబోతున్నారనే చర్చ మొదలైందని, తక్షణమే 29 జీవోను ఉపసంహరించుకోవాలన్నారు. ఈనెల 21న నిర్వహించబోయే గ్రూప్-1 పరీక్షలపై రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల్లో తీవ్రమైన ఆందోళన నెలకొంది. ముఖ్యంగా గ్రూప్-1 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన కన్పిస్తోంది. దీనికి ప్రధాన కారణం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా 2024 ఫిబ్రవరి 8న జీవో నెంబర్ 29 పేరిట జారీ చేసిన నూతన ఉత్తర్వులే. ఈ జీవోవల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రిజర్వేషన్లలో తీరని అన్యాయం జరుగుతోంది. గ్రూప్-1 నోటిఫికేషన్ లో పేర్కొన్న వివరాల ప్రకారం మొత్తం 563 పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, అందులో 354 పోస్టులు ఎస్సీ,ఎస్టీ,బీసీసహా ఇతర రిజర్వ్ కేటగిరీ అభ్యర్థులకు కేటాయించారు. రిజర్వేషన్లు పోగా మిగిలిన 209 పోస్టులకుగాను 1:50 చొప్పున టాప్ 10,450 ర్యాంకులు సాధించిన వారందరినీ ఎంపిక చేయాలి. వీటిలో టాప్ మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కూడా ఉంటారు. ఈ ర్యాంకులు సాధించిన వారిని మినహాయించి 354 రిజర్వ్ పోస్టులకు 1:50 నిష్పత్తి చొప్పున 17700 మంది రిజర్వ్ అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయాలి. యూపీఎస్సీసహా అన్ని రాష్ట్రాల్లోనూ నిర్వహించే పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దశాబ్దాల నుండి ఇదే విధానాన్నే అనుసరిస్తున్నాయి. కానీ జీవో 29 అందుకు భిన్నం. మొత్తం 563 పోస్టులుంటే%ొ% రిజర్వ్ కేటగిరీలతో పనిలేకుండా 1:50 నిష్పత్తి ప్రకారం మొత్తం టాప్ 28,150 ర్యాంకులు సాధించిన వారందరినీ గుండుగుత్తగా ఎంపిక చేశారు. ఒకవేళ ఆయా పోస్టుల్లో ఎవరైనా రిజర్వ్ కేటగిరీ అభ్యర్థులు తక్కువ పడితే%ొ% 28,150 తరువాత నుండి తీసుకుంటున్నారు. దీనివల్ల ఓపెన్ కేటగిరీ కింద అర్హత సాధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరీలోనే కలిపేశారు. దీనివల్ల 5003 మంది రిజర్వ్ డ్ కేటగిరీ అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష రాసే అవకాశం లేకుండా నష్టపోయారు. ఓపెన్ కేటగిరీ అభ్యర్థులను 1:65 నిష్పత్తిలో అర్హులుగా ప్రకటించడమే ఇందుకు కారణం. ఇది రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు భిన్నం. రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తికి విరుద్ధం. దీనివల్ల దాదాపు 30 శాతం ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థులు ఈ 29 జీవో మూలంగా మెయిన్స్ పరీక్షకు అనర్హులుగా మారారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను తుంగలో తొక్కేలా కాంగ్రెస్ ప్రభుత్వం 29 జీవోను జారీ చేయడమే ఘోర తప్పిదం. దీన్ని సరిదిద్దుకోవాల్సింది పోయి%ొ% న్యాయం అడిగిన నిరుద్యోగులపై పోలీసులు లాఠీఛార్జ్



చేస్తూ తీవ్ర భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గపు చర్య. మహిళలని చూడకుండా హాస్టళ్లలోకి చొరబడి బట్టలూడేలా తీవ్రంగా కొట్టడం సహించరాని చర్య. గర్భిణీ అని కూడా చూడకుండా మహిళలపై పోలీసులు దాడులు చేయడం అమానుషం. మహిళలని చూడకుండా పోలీసులతో కొట్టించడం ప్రభుత్వానికి మాయని మచ్చగా మిగిలిపోతుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ చర్యలవల్ల నిరుద్యోగులు తీవ్రమైన మానసిక వేదనలో ఉన్నారు. నిన్న అశోక్ నగర్ వెళ్లినప్పుడు అనేక మంది అభ్యర్థులు తమ బాధను వెలిబుచ్చారు. ప్రభుత్వం 29 జీవోను ఉపసంహరించుకుని గ్రూప్ 1 పరీక్షలను రీషెడ్యూల్ చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు. 29 జీవో మూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మొత్తం రిజర్వేషన్లనే ఎత్తివేయబోతోందని ఆందోళన కూడా నిరుద్యోగుల్లో వ్యక్తమైంది. మరి కొద్ది గంటల్లో పరీక్ష ప్రారంభమవుతుందని తెలిసినప్పటికీ ఈరోజు కూడా నిరుద్యోగులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా పంతాలు, పట్టింపులకు పోకుండా రాజకీయాలను పక్కనపెట్టి మానవతా హృదయంతో ఆలోచించండి. నిరుద్యోగుల కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోండి. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన 29 జీవోను ఉపసంహరించుకునేలా ఆదేశాలివ్వండి. రేపు జరగబోయే గ్రూప్ 1 పరీక్షలను వెంటనే రీషెడ్యూల్ చేయండి. రిజర్వేషన్ల కొనసాగింపుపైనా స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నా. ఆందోళన చేస్తున్న నిరుద్యోగులంతా మీ కుటుంబ సభ్యులుగా భావించి సానుకూల నిర్ణయం తీసుకుని న్యాయం చేస్తారని ఆశిస్తున్నా. ముఖ్యంగా గ్రూప్ 1 అభ్యర్థులు పడుతున్న తీవ్రమైన ఆందోళనకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేస్తున్నా.' అని బండి సంజయ్ అన్నారు.

# 'రైతు భరోసా' ఎగవేతపై నిరసనల వెల్లువ

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, షాబాద్‌లో నిర్వహించిన ధర్నాలో బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, చేవెళ్లలో నిర్వహించిన ధర్నాలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బొంగుళూరు చౌరస్తాలో నిర్వహించిన రాస్తారోకోలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. వికారాబాద్ జిల్లా, బొంరాస్‌పేట మండలంలోని తుంకిమెట్లలో జరిగిన ధర్నాలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, పరిగి బస్టాండ్ వద్ద ధర్నాలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జరిగిన ఆందోళనల్లో ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, వొడితెల సతీశ్‌కుమార్, మహారెడ్డి భూపాల్‌రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఇతర నాయకులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నిరసనలో పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్‌లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మద్దూరులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, జడ్చర్లలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, వనపర్తి జిల్లా పాన్‌గల్‌లో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ మండలం కోడూరులో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, గద్వాలలో బీఆర్ఎస్ నేత విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం కేంద్రంలో జరిగిన నిరసనలో మాజీమంత్రి జోగు రామన్న పాల్గొని సీఎం ఫ్లెక్సీని దహనం చేశారు. మంచిర్యాలలోని ఐబీ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బెల్లంపల్లి లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ధర్నా చేపట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లో జరిగిన ధర్నాల్లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని సిరిసిల్ల మానేరు బ్రిడ్జిపై బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో చేపట్టారు. పెద్దపల్లిలోని అంబేద్కర్ చౌక్‌లో రాజీవ్ రహదారిపై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, అంతర్గాం మండల కేంద్రంలో బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేశారు. జగిత్యాలలో



జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ఆధ్వర్యంలో తహసీల్ చౌరస్తాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేసి, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్మపురిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, గంగాధర మండలంలోని మధురానగర్‌లో జరిగిన ఆందోళనలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, త్రిపురారంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ మాజీ చైర్మన్ రామచందర్‌నాయక్, మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, ఆత్మకూర్ ఎం.లో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పాల్గొన్నారు. 5 రోజుల్లో ఇవ్వాల్సిన నివేదిక నాలుగు నెలలైనా పత్తా లేదు. ఎప్పు డు ఇస్తుందో కూడా తెలియదు. అతీ గతీ లేని నివేదికతో రైతుభరోసా పంపిణీకి లింకు పెట్టారు. రైతుభరోసాపై మంత్రుల కమిటీ నివేదిక వచ్చాకే యాసంగి పెట్టుబడిసాయం అందిస్తామని మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టారు. దీంతో ఆ నివేదిక ఇచ్చేదెప్పుడు.. రైతుభరోసా వచ్చేదెప్పుడు అనే ప్రశ్నలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. బోడిగుండుకు మోకాలికి లింకు పెట్టినట్టుగా పని చేయని కమిటీకి, పెట్టుబడి సాయం పంపిణీకి లింకు పెట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వానకాలం రైతుభరోసాకు ఎగనామం పెట్టిన సర్కారు%ొ% ఇప్పుడు కమిటీ నివేదిక సాకుతో యాసం గి కూడా రాం రాం పలికే కుట్ర చేస్తుందేమో అనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు చింతపల్లి విద్యార్థిని



దండేపల్లి, ప్రజాజ్యోతి: మందమర్రి మహాత్మ జ్యోతిభాపూలే బాలికల పాఠశాలలో చదువుతున్న దండేపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గొర్ల మధుకర్ నీరజ ల కూతురు గొర్ల రిష్మిత రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంజుల,పిడి విశాల తెలిపారు.ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన జోనల్ స్థాయి కరాటే పోటీల్లో అండర్-17 విభాగంలో రిష్మిత ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ప్రిన్సిపల్,పిడి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అస్సాం పూర్తి అయిన పనులు పూర్తి చేయాలి.

వాంకిడి, అక్టోబర్20 ప్రజాజ్యోతి
కొమురం భీం వాంకిడి మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఏ -363జాతీయ రహదారికి



ఇరువైపులా ఉన్న సైడ్ డ్రైన్ పనులు పూర్తి చెయ్యక అసంపూర్తిగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ అన్నారు.ఆదివారం ఆయన ఎన్ హెచ్ ఏ -363ప్రాజెక్ట్ మేనేజర్ రంజన్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.అనంతరం మాట్లాడుతూ..సైడ్ డ్రైన్ పనులు పూర్తి చెయ్యక మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుందని,మండల కేంద్రంలో అపరశుభ్రత వాతావరణం ఏర్పడి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం ఏర్పడుతుందన్నారు.

## కొమురం భీముకు ఘన నివాళి...

వాంకిడి, అక్టోబర్20( ప్రజా జ్యోతి)
పోరాటయోధుడు, అమరజీవి కొమురం భీం 84 వర్ధంతి సందర్భంగా దాబా చౌరస్తా లో గల కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఐటీడీఏ డైరెక్టర్ సోయం భీమ్రావు మరియు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్నకే విజయ్ కుమార్లు మాట్లాడుతూ జల్, జంగల్,జమీన్ పై ఆదివాసులకు పూర్తి హక్కులు ఉండాలని నాటి నైజం సర్కారుపై రాజులేని పోరాటం





చేసి, అసువులు బాసిన కొమరం భీము అని కొనియాడారు, ఈ కార్యక్రమంలోతుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవా విజయ్,వాంకిడి మండల తుడుం దెబ్బ అధ్యక్షులు కొట్నాకే రామ్ షావ్, ఆదివాసి విద్యార్థి సంఘాల నాయకులు సోయం మాన్కో, మరియు ఆదివాసి నాయకులు సోయం చందన్ షావ్, కొరువేత జంగు, జంగు, అన్నిగా, దౌలత్ రావు, దేవరావు, అడ జయరాం మాజీ సర్పంచ్ కుర్సంగే గంగారాం, ఆడ రాజు పటేల్, దుర్వ లక్ష్మణ్, కొట్నకే మారుతి, సాగర్, ఉపాధ్యాయులు ఎర్మీ రాజేశ్వర్, వెంకట్రావు, జగన్నాథరావు, చాకటి దస్రో, కొట్నకే దేవురావు, చరణ్ దాస్, చక్రం రాము,కోర్కెట మారుతీ,మరియు కొలం సంఘం నాయకులు జలపతి, ఎస్సై ప్రశాంత్ అధ్వర్యంలో బందా బస్తు జరిగినది మరియు గిరిజన మహిళలు పాల్గొన్నారు

## బుద్దుని మార్గంతోనే సుఖమయం జీవనం ...

వాంకిడి, అక్టోబర్20 ప్రజా జ్యోతి
వాంకిడి మండలం ఖమనలోని బుద్దుని మార్గంతోనే ప్రతి ఒక్కరి జీవనంలో సుఖమయ జీవితం దొరుకుతుందని, వర్శవాస్ కార్యక్రమాలతో అంబేద్కర్ మార్గంలో ప్రశ్నించే



తత్వం లభిస్తుందని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు మహా ప్రబ్ అశోక్ మహుల్కార్ అన్నారు.ఖమన గ్రామంలో ఆదివారం నిర్వహించిన 10వ వర్శవాస్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. డి ఆర్ బి ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను అశాడ పౌర్ణిమ నుండి అశ్విని పౌర్ణిమ వరకు 3 నెలల పాటు జరిగిన గ్రంథ పఠనం కార్యక్రమం కొనసాగిందని అన్నారు.ఇలా జిల్లా మొత్తంలో బుద్ధుడు,అంబేద్కర్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని బుద్దుని కార్యక్రమాలు జరగడం శాంతి మార్గాన్ని నిదర్శనమని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా నాయకులు శ్యామ్ రావు దుర్గం,ఉపా అధ్యక్షులు, సిహెచ్ .తుకారాం , వినీష్ ఉప్రే, కోశాధికారి తిరుపతి దుర్గం,వాంకిడి అంబేద్కర్ సంఘం నాయకులు,విజయ్ ఉప్రే,విలాస్ కొబ్రగడె,సందీప్ దుర్గం,సంతోష్ జాడే,బౌద్ధ ఉపాసక్ కిషన్ కొబ్రాగడే,,లు వర్శశాస్ కార్యక్రమం పై మాట్లాడారు.అనంతరం బుద్దుని కీర్తనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## నిత్య జనగణమన కార్యక్రమం లో చిన్న పాప

బెల్లంపల్లి, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి పట్టణంలో జనహిత సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 8 గంటలకు నిత్య జనగణమన కార్యక్రమం ప్రసారం అవుతుంది.దాంట్లో భాగంగా ఈరోజు ఒక చిన్న పాప జాతీయ గీతం ప్రసారమయ్యేటప్పుడు ఎక్కడికి అక్కడే నిలబడి తన దేశభక్తిని చాటుకుంది. ఇంత చిన్న వయసులో నే తనకున్న దేశభక్తి పట్ల జనహిత సేవా సమితి సభ్యులు మరియు పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# భైంసా మార్కెట్ లో రైతుల నిలువు దోపిడి

మితిమీరిపోతున్న కమిషన్ ఏజెంట్లు ఆగడాలు.
మార్కెట్ కాంటాలు లేక మోసపోతున్న రైతులు
నగదు ఇవ్వాలంటే వెయ్యికి రూ. 30 మామూలుగా తీసుకుంటున్న మార్కెట్ కమిటీ అధికారులు.

ముథోల్ ,అక్టోబర్ 20 , ( ప్రజాజ్యోతి ).
నిర్మల్ జిల్లా భైంసా మార్కెట్ లో. రైతులకు నిలువు దోపిడీ జరుగుతుంది. ముథోల్ నియోజకవర్గం లో వేలాది ఎకరాలల్లో సోయా పంట పండడంతో అమ్మకానికి రైతులు పంటను మార్కెట్ కు తెస్తే కొనుగోలుదారులు, కమిషన్ ఏజెంట్లు, రైతులను నిలువుగా దోచుకుతింటున్నారు. పంట అమ్మిన తర్వాత నగదు డబ్బులు



ఇవ్వాలంటే 1000 కి 30 రూపాయలు కట్ చేస్తున్నారు. ఒక రైతు 25 క్వింటాళ్ల సోయా అమ్మితే లక్ష రూపాయలు కమిషన్ ఏజెంట్ వద్ద తీసుకోవాలంటే 3000 రూపాయలు కట్ చేసి ఇస్తున్నారు. అంటే ప్రతి నిత్యం భైంసాలో కోట్ల రూపాయల్లో మార్కెట్ జరుగుతుంది. అంటే కమిషన్ ఏజెంట్ దారులు రైతులకు కోటి రూపాయల నగదు ఇస్తే మూడు లక్షల రూపాయలు దోచుకుంటున్నారన్నమాట. ఈ తతంగమంతా నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ, బహిరంగ రహస్యమైనప్పటికీ మార్కెట్ అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. రైతు కష్టపడి పంట పండిస్తే, మార్కెట్ కు తెచ్చి అమ్ముదాం అనుకుంటే కమిషన్ ఏజెంట్ దారులు నిబంధనలకు విరుద్ధంగా రైతుల రక్తం తాగుతుంటే అధికారులు ఏం చేస్తున్నట్టు. ఒక ఎకరంలో రైతు పంట పండిస్తే రైతుకు పెట్టుబడి



ఖర్చులు పోను మిగిలేది ఎకరానికి పది నుంచి 15000 రూపాయలు మాత్రమే. కమిషన్ ఏజెంట్ దారులు ఆ రైతు నుండి వేళలో దోచుకుంటుంటే ఇక అధికారులు ఎందుకు ఉన్నట్టు. ఇదిలా ఉంటే కొనుగోలుదారుల తీరు మరి అధ్వానం క్వింటాలు కు రెండు కిలోల కోత విధిస్తూ రైతులను దోచుకుంటున్నారు. వ్యాపారులు సిండికేట్ గా మారి ధరను తగ్గిస్తున్నట్లు ఆరోపణలు రైతుల నుండి వినిపిస్తున్నాయి. దీనికి తోడు రైతుల పంటకు తూకం వేయాలంటే మార్కెట్ అధికారులు, మార్కెట్ కాంటాలు ఏర్పాటు చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ ఏజెంట్లు తమ దుకాణాల ముందు సొంత కాంటాలను ఏర్పాటు చేసి తూకంలో మోసం చేస్తున్నారన్న ఆరోపణల సైతం ఉన్నాయి. అదేవిధంగా మార్కెట్ కమిటీ దడివాయిల ప్రమేయం లేకుండా తూకం వేస్తున్నారు.. తక్ పట్టి లో దడివాయి ల పేరిట వెళ్లిన డబ్బులు కమిషన్ ఏజెంట్లే వారి జేబుల్లో వేసుకుంటున్న మార్కెట్ కమిటీ అధికారులు ఎందుకు కిమ్మనడంలేదో అర్థం కావడం లేదు. ఇకనైనా అధికార యంత్రాంగం, స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో నిరసన

బెల్లంపల్లి, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో రైతులకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.
వారు మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసా, ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందంటూ నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వర్ష కాలం రైతు భరోసా, తోపాటు రైతు బీమా, 4000 రూపాయల పెన్షన్, గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ గారు రైతుల పక్షాన అండగా ఉండే వారిని ప్రతి పథకాన్ని రైతులకు అందచేసే వారని గుర్తు చేశారు,ఈ ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చి తప్పిందని, ఇప్పటికైనా మీరు ఇచ్చిన హామీని రైతులకు అందజేయాలని అన్నారు. అలాగే దుర్గం చిన్నయ్య ఆదేశల మేరకు నియోజకవర్గంలోని నేన్నెల మండలం మరియు తాండూర్ మండలం, మరియు కాసిపేట మండలంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులు,మరియు నియోజకవర్గ,%ద%పట్టణ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాండూర్ మండల ఫోటో, మీడియా గ్రాఫర్స్ బహుమతులు ప్రధానం

మొబైల్ యూనియన్ ఆఫీస్ ఓపెనింగ్

బెల్లంపల్లి, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజవర్గం తాండూర్ మండల్ ఫోటో



వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి యూనియన్ మీటింగ్ యూనియన్ కార్యక్రమాల కోసం మొబైల్ యూనియన్ ఆఫీస్ ని ఓపెన్ చేయడం జరిగింది, అదేవిధంగా దసరా సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కాంపిటీషన్లో విజేతలుగా గెలుపొందిన ఫోటోగ్రాఫర్స్ కి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈసా మాజీ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ మాజీ జెడ్పిటిసి శాలిగం భానయ్య మాజీ బెల్లంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ మరియు కాంగ్రెస్ జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ (న్యాయవాది) జుబేర్ , ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మేడిపల్లి చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి పుప్పాల శోభన్ కార్యదర్శి రమేష్ ఉపాధ్యక్షులు మోయిన్ రవి కిరణ్ మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి మరియు రవీందర్ రంజిత్ సాయి అనిల్ శ్రీనివాస్ సురేష్ ప్రసాద్ శివ బానే వెంకటేష్ సుమన్ దుర్గాప్రసాద్ కిరణ్ ఇంకా మిగతా యూనియన్ సభ్యులు



పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

దొంగల రాజ్యం దోపిడీ రాజ్యంగా కాంగ్రెస్ పాలనా
కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై రైతులు బొగ్గుమన్నారు

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 20
బజార్ హత్నూర్ మండల కేంద్రములో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆదేశాలమేరకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేర కు బజార్ హత్నూ ర్ మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు రాస్తారోకో నిర్వించారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ స్ మండల కన్వీనర్ కానిందే రాజారాం,, సినీయర్ నాయకులు చిలుకూరి భూమన్నలు మాట్లాడుతూ ఒడ్డు దాటిదాకా ఓడ మల్లన్న ఒడ్డు దాటిన తరువాత బోడ మల్లన్న అన్న రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు లను మోసం చేస్తుంది అని రైతులకు ఇన్ని రోజులు ఊరించి వానకాలం పంటకు రైతుభరోసా లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చావుకబురు చల్లగా చెప్పింది వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటనపై తో కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతుబంధు (రైతుభరోసా) రెట్టింపు చేసి ఎకరానికి రూపాయలు 15000 ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీఇచ్చింది తీరా ఓట్లుపడి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు వానకాలం పంట సీజన్లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధును ప్రభుత్వం ఎగొట్టిందని లక్షలాదిమంది రైతుల నోట్లు మట్టి కొట్టిందన్నారు
ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు రైతులకు బి ఆర్ ఎస్ అండగా ఉంటుందని రుణమాఫీ చేసే వరకు రైతు భరోసా ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని బిఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని సర్కారు నేటికీ దానిని ఇవ్వలేక చతికిల పడేసిందని ఆరోపించారు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేక పోయిందని అన్నారు అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన పది నెలలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మహిళలు వృద్దులు ఉద్యోగులు నిరుద్యోగులు యువత తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు..!!

## అరు గ్యారెంటీలు అమలు చేయాలి.. రైతు భరోసా కల్పించాలని బిఆర్ఎస్ నాయకుల ధర్నా

నార్నూర్ అక్టోబర్ 20(ప్రజా జ్యోతి ):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మాజీ జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి రైతు భరోసా కల్పించాలని ధర్నా చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసం చేస్తుండ్దని మేనిఫెస్టో లో ప్రకటించిన అన్ని గ్యారెంటీ లను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం నాయక్,ఉట్నూర్ మాజీ జెడ్పీటీసీ చారులత,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్,వైస్ ఎంపిపి చంద్రశేఖర్, పిఏసీఎస్ ఇంఛార్జి చైర్మన్ సురేష్ అడే,నాయకులు సయ్యద్ ఖాసీం తదితరులు ఉన్నారు.



## బెల్లంపల్లి లో కోనో కార్పాస్ చెట్లనుతొలగించాలి

ఎంసిపిఐయు జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్

బెల్లంపల్లి, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి)



బెల్లంపల్లి ఎం సి పి ఐ యు పార్టీ కార్యాలయంలో ఏం సిపిఐ యూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో కంట ఏరియా నుండి కొత్త బస్టాండ్ వరకు కోనో కార్పస్ చెట్లను పెట్టి ప్రజలను ఇబ్బందులకు ప్రజలను మున్సిపల్ అధికారులుభయాందోళన లకు గురిచేస్తున్నారు అంతేకాకుండా వేరే దేశాలలో బ్యాన్ చేసిన చెట్లను తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రంలో మరియు బెల్లంపల్లి పట్టణంలో ప్రజల మధ్యలో పెంచడం అనేది చాలా బాధాకరం ఈ విషయంపై మున్సిపల్ అధికారులను అడగగా ఫారెస్ట్ వారు మాకు పర్మిషన్ ఇవ్వట్లేదు మేము చెట్లు కొట్టివేయమని చెప్పి మున్సిపల్ కమిషనర్ చెప్పడం జరిగింది దీనికి ఎఫ్ ఆర్ ఓ ని అడగగా మాకు మున్సిపల్ అధికారులు ఎలాంటి రిఫ్రెంద్రేషన్ ఇవ్వలేదు ప్రజలకు ప్రాణహాని ఉంది అంటే మేము పట్టించుకోకుండా ఉంటామా అని సమాధానం చెప్పడం జరిగింది దీనికి కలెక్టర్ వెంటనే స్పందించి ఇటు మున్సిపల్ అటు ఫారెస్ట్ వాళ్ళు కాకుండా జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించి కోనో కార్పస్ చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి పట్టణ ప్రజల ప్రాణాలు కాపాడాలని ఎంసిపిఐయు పార్టీ డిమాండ్ చేస్తుంది లేనియెడల ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం.

## విజయ్ ఆటో స్టోర్ వారి కుటుంబాన్ని పరామర్శించిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే

బెల్లంపల్లి, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి):
ఇటీవల రోడ్డు ప్రమాదంలో విజయ్ ఆటో స్టోర్ వారి పెద్ద కుమారుడు అకాల మరణం చెందారు అన్న విషయం తెలుసుకొని ఆదివారం రోజున వారి



నివాసానికి వెళ్లి,తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని మేమంతా మీకు అండగా ఉంటామని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.వారితో పాటు మార్వాడి వ్యాపారస్తులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి కృషి

బెల్లంపల్లి, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశా



అనుసారంగా అచలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెంలో పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించి సంవత్సరం అయిన సందర్భంగా కొమ్ముగూడెం లోని ప్రజలు ఎదుర్కొల్లు జరిపినారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ గుడి వద్ద తక్షణమే ఎమ్మెల్యే వినోద్ గారితో మాట్లాడి బోర్వెల్ వేయించుటకు హామీ ఇచ్చినారు అంతే కాకుండా గుడి నిర్మాణానికి తన వంతు సహాయం చేస్తానని దీనికి గ్రామస్తులు కూడా అందరు సహకరించాలని వారు కోరినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంమే. మాజీ జడ్పిటిసి అజయ్ కుమార్

వాంకిడి, అక్టోబర్20(ప్రజా జ్యోతి ): వాంకిడి మండల మాజీ జెడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు గత ప్రభుత్వం ప్రతి రైతుకు రైతుబంధు ఇచ్చామని, రైతుల సంక్షేమం కోసమే నాటి కెసిఆర్ ప్రభుత్వం పని చేసిందని, రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత



రైతులపై లేనిపోని నిబంధన విడుదల చేస్తూ, హైడ్రా పేరుతో తామెచ్చిన 420 హామీలను అమలు చేయకుండా, రాష్ట్ర ప్రజలను ప్రక్కదవ పట్టిస్తూ, దొంగ హామీలతో కూటం గడుపుతున్నారు అని వాంకిడి మండల మాజీ జెడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్ ఆరోపించారు, తదనంతరం అంతర్ రాష్ట్ర రహదారిపై ప్రతి రైతుకు రైతుబంధు ఇవ్వాలని, నిరసనలు భాగంగా రాస్తారోకో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జాబోరే పెంటూ, తాజా మాజీ సర్పంచ్ బండే తుకారాం, బంబారా తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ అయ్యుబ్, యువజన నాయకులు ఎంగిలి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలను తుంగలో తొక్కింది

బెల్లంపల్లి, అక్టోబర్ 20(ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బీఆర్ఎస్



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాసిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుర్గం చిన్నయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో రమణరెడ్డి రైతులు బి ఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు .

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

–ఆరు గేట్లు ఎత్తేసిన అధికారులు

నాగర్ కర్నూల్, ప్రజా జ్యోతి–అక్టోబర్ 20:
శ్రీశైలం జలాశయానికి కర్ణాటక నుంచి వస్తున్న వరద తో ప్రవాహం క్రమంగా



పెరుగుతుంది.దీంతో అధికారులు ఆరు గేట్లద్వారా నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేస్తున్నారు. వీకెండ్ కావడం తో శ్రీశైలం అందాలను చూసేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు.జలాషయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరింది. కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## యువతిని వేధించిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

నాగర్ కర్నూల్, ప్రజా జ్యోతి అక్టోబర్ 20 :
బిజినపల్లి మండల పరిధిలోని వెలుగొండ గ్రామంలో యువతిని వేధించిన శివకోటి




అనే వ్యక్తికి న్యాయస్థానం మూడు రోజుల జైలు శిక్షతో పాటు 500 జరిమానా విధించినట్లు షీ టీం ఇన్చార్జ్ విజయలక్ష్మి తెలిపారు.యువతీని సెల్ ఫోన్ లో తరచూ వేధిస్తుండడంతో సదరు యువతి షీ టీంకు ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన షీ టీమ్ శివకోటిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం శిక్ష వేసినట్లు ఆమె తెలిపారు.

## రైతులకు వెంటనే ఆ రైతు భరోసా అందించేలా చర్యలు చేపట్టాలి

### –ఆత్మకూరు మండల బిఆర్ఎస్ నాయకుడు గాయత్రి రవికుమార్ యాదవ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రంలో





బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు,మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర రైతులకు వానాకాలం సీజన్ పంటలకు రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా (రైతుబంధు) ను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో గాయత్రి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే రైతులను మోసం చేయడమేనని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఎకరానికి రూ 15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీనిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని బిఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి రవి కుమార్ యాదవ్ విరుసలింగం లక్ష్మీకాంతరెడ్డి రామకృష్ణ అనిల్ దావీద్ కర్రె శీను జానకి రాములు రియాజుద్దీన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ ను సన్మానించిన నాయకులు

నాగర్ కర్నూల్ (టౌన్), ప్రజా జ్యోతి అక్టోబర్ 20:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చల్లా శ్రీనివాస్ గుప్తా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రానికి మొదటిసారిగా వచ్చేసిన సందర్భంగా ఎంపీ మల్లు రవి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

**మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**
**రైతు భరోస పై ఆశలు పెట్టుకున్న రైతంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి**
**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్**
**రైతుభరోసా పథకం లేదంటూచేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**రైతుబంధు ఎగవేత నిరసిస్తూసీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**





కల్వకుర్తి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ. నిలబెట్టుకోకుండా ఉన్న రైతు భరోసా పథకం లేదంటూ చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పథకం వెంటనే అమలు చేయాలంటూ నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో ఆదివారం ధర్నా రాస్తారోకోతో పాటు సీఎం రేవంత్ రెడ్డి రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ గౌడ్, మాట్లాడుతూ పంట పెట్టుబడి సహాయ పండుగకు అందించే రైతు భరోసాని కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడింది అన్నారు. యాసంగి పెట్టుబడి సాగుకు రైతుబంధు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాలయాపన చేస్తున్నట్లు మండిపడ్డారు రైతులు ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నట్లు తెలిపారు. రైతులకు 7500 పెట్టుబడి సహాయం అందిస్తామని చెప్పి రైతులను మోసం చేస్తున్నట్లు మండిపడ్డారు రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని మండిపడ్డారు రైతులను మోసం చేస్తే ప్రభుత్వం మనుగడ సాధించదని తెలిపారు వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు, కౌన్సిలర్ సైదులు గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ పుల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, తలసాని కృష్ణారెడ్డి, డొక్కలింగం,మాజీ కోఆప్షన్ సభ్యులు రుక్మద్దీన్,మాజీ సర్పంచులు యాదగిరి రెడ్డి,మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, బన్నీ శ్రీధర్, యువ నాయకులు దారముని గణేష్, వట్టపు కిషోర్, నిజాముద్దీన్,గణేష్, కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యావేత్త అయిన ఎమ్మెల్యే కసిరెడ్డికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

### అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే పై విమర్శలు

### బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):
విద్యావంతుడు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని భేషరతుగా మాజీఎమ్మెల్యే జైపాల్ యాదవ్ క్షమాపణ చెప్పాలని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు తన విద్యాసంస్థల ద్వారా ఉచిత విద్యను అందిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన విద్యావేత్తను అవమానపరచడం సిగ్గుచేటు అన్నారు. బోగస్ కాలేజీలని కాలేజీల్లో చదివిన సర్టిఫికెట్లు నకిలీవని విడ్డూరంగా మాట్లాడడం సంస్కారం కాదని ఆ విద్యాసంస్థలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత పదవుల్లో ఉన్నారని వారు తెలిపారు. జైపాల్ యాదవ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా ధనార్జన దెయ్యగా పనిచేశాడని పేర్కొన్నారు ఎమ్మెల్యే కసిరెడ్డిఈ ప్రాంత ప్రజల సంక్షేమం లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధికి 204 కోట్ల రూపాయలను మంజూరు చేయించారని ఈ ప్రాంతం పై తన అభిమానాన్ని చాటుకున్నాడు. కల్వకుర్తి కలల పంటకల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ 2018 నుంచి 2023 వరకు ఎమ్మెల్యేగా ఉన్న మీరు కే ఎల్ ఏ నీళ్లను చెరుకూరు వరకే పరిమితం చేశారు. కానీ ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి గెలిచిన వెంటనే కే ఎల్ ఐ కాల్వ ద్వారా నీటిని నాగిళ్ల వరకు తరలించారు. ఎమ్మెల్యే తన డిఎంఎఫ్ ఫండ్ నుండి 1 కోటి 30 లక్షల రూపాయలు పట్టణ అభివృద్ధికి మంజూరు చేశారు. పేద ప్రజలసొంతింటి కల డబల్ బెడ్ రూములను అర్హులైన లబ్ధిదారులకు



అందించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. డబల్ బెడ్ రూమ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్కు లాభం చేకూర్చే విధంగా పని చేసిందని వాటర్ లైన్ లేకుండానే కరెంటు స్తంభాలు లేకుండానే అర్హులకు అందిస్తామని ప్రజలను మోసం చేసిందన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంఘిక కార్యకలాపాలకు అడ్డగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ పనులను పూర్తి చేయడం కోసం ఎమ్మెల్యే నిధులనుంచి 40 లక్షల రూపాయలను మంజూరు చేసి అసంపూర్తి పనులను పూర్తి చేసి దీపావళి నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీ చిన్న రాంరెడ్డి, బాలు నాయక్, ఎజాజ్, శ్రీనివాసులు,రేష్మా బేగం, యువజన నాయకులు పడకండి వెంకటేష్, పల్స జంగయ్య గౌడ్, దున్న సురేష్, పరశురాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమీకృత గురుకులాలను సకాలంలో పూర్తి చేయాలి

### నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

నాగర్ కర్నూల్ అక్టోబర్ 20( ప్రజా జ్యోతి ప్రతినిధి)
యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులను రానున్న విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలని నాగర్ కర్నూల్



ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు . ఆదివారం నాగర్ కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 816 లో 25 ఎకరాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లతో కలిసి పనులను పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలకు జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను ఎమ్మెల్సీ తో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అన్ని కులాల విద్యార్థులు ఒకే దగ్గర చదువుకోవడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు 4వేల మంది విద్యార్థులు చదువుకునేలా వసతి గృహంతోపాటు పాఠశాల నిర్మాణం పనులను నాణ్యతతో కూడిన నిర్మాణ పనులను రానున్న విద్యా సంవత్సరం వరకు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాలలోనే పునాది పడుతుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 25 ఎకరాల స్థలంలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనం రాష్ట్రంలోనే ఆదర్శ భవనంగా నాగర్ కర్నూల్ భవనాన్ని తీర్చిదిద్దాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ నియోజకవర్గం విద్యార్థులకు నాణ్యమైన విద్యా, మెరుగైన వసతులు అందించేందుకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిర్మాణ పనుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలుగురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర ఉపాధ్యాయుల సేవకై పిఆర్టియుటియస్ కార్యాలయ ప్రారంభం

### –నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో




పిఆర్టియుటియస్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.ఎల్లప్ప,జి బాబుల ప్రోత్బలంతో,మఖ్తల్ పట్టణ వాస్తవ్యులు శ్రీ డాక్టర్ లక్ష్మీనారాయణ (సాయిరాం) సహకారంతో పిఆర్టియుటియస్ కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాదగిరి జనార్ధన్ రెడ్డి, పల్లె వెంకటరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ ఉపాధ్యాయులకు నిరంతరమైన సేవలను అందించడానికి పి ఆర్ టి యు టి యస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశమని జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి అన్నారు. ఐదు దశాబ్దాలుగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల సేవలో ముందుండి ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎన్నో జీవోలను సాధించి పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పట్ల రాష్ట్ర శాఖ తగు నిర్ణయం తీసుకొని ముందుకు పోతుందని విషయాన్ని గుర్తు చేస్తూ, రావలసిన డి ఏ, పెండింగ్ బిల్లులు, ఇతరత్రా సమస్యలు సాధించుకుంటామని అన్నారు. ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు అన్ని మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు వారితో ఎప్పటికి అప్పుడు అందుబాటులో ఉంటూ కావలసిన సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏ సమయమైనా ఎప్పుడైనా జిల్లా శాఖ అందుబాటులో ఉంటుందని ఉపాధ్యాయుల సేవకై అందరం కలిసి పని చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అనిల్ గౌడ్, మాజీ అధ్యక్షులు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ విధూర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి పుట్టి మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి చింతకుంట రామ్ కిరణ్, మండల అసోసియేట్ ఆర్ కె అశోక్, అధికార ప్రతినిధి డి.వెంకటేష్, గురురాజ్, మండల కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, అనుమప్ప చారి, వెంకటరెడ్డి, వరుణ్ కుమార్, రామన్ గౌడ్, వీరేష్ బాబు,అశోక్, ఎం ఆంజనేయులు, బాల్ రాజు, ఎంఆర్ రాజేష్ లతోపాటు వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులు త్ ది త్ ం ు ల ు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై రైతులకు మద్ధతుగా బీఆర్ఎస్ నిరసన

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):
ఎన్నికల సందర్భంగా ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా అందిస్తామని చెప్పి వానకాలం రైతులకు రైతు భరోసా అందించకుండా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు సహా అన్ని వర్గాల ప్రజలను దగా చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమై రాష్ట్ర ప్రజలను వంచిస్తోందని అన్నారు. రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వానికి కొట్టుకుపోతుందని అన్నారు. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 167వ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే రైతు బంధుకు రాం రాం చెబుతారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. రేపు,మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందన్నారు. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారన్నారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేదే లేదని అన్నారు. సబ్ కమిటీ,గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు వారి ఉసురు తప్పదని అన్నారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారన్నారు. కే.సీ.ఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ.15 వేలు ఇస్తామన్న రైతు బంధు ఎక్కడ? అని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రశ్నించారు.



పేదల ఇండ్లను,జీవితాలను పడకొట్టి రూ.లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా? మీరు చెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ.7500 ఇచ్చేందుకు పైసలు లేవా? అని ఆయన నిలదీశారు. పచ్చి అబద్దాలతో,మోసాలతో రైతులను ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగా చేశారన్నారన్నారు. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు,ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని అన్నారు. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని అన్నారు. అసమర్థ కాంగ్రెస్ ను నిలదీయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీని వదిలేది లేదని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పి. నర్సింహా గౌడ్, కె .రాజేష్ కుమార్ గౌడ్ ,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, నాయకులు చిన్న హనుమంతు, ఎల్లారెడ్డి ,కుమ్మరి రవి, మారుతి గౌడ్, జుట్ల శంకర్ ,పసుల విష్ణువర్ధన్ రెడ్డి ,అన్వర్ హుస్సేన్, మన్నాన్ ,ఈశ్వర్ యాదవ్ , నేతాజీ రెడ్డి,గుడిగండ్ల తిరుపతయ్య ,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు బంద్

- గుంతలు తొవ్వుతుండగా పైపులైన్ ధ్వంసం
- నీటి కోసం అవస్థలు పడుతున్న గ్రామస్తులు



**మరిపెడ,అక్టోబర్20(ప్రజా జ్యోతి):** మరిపెడ మండలం వీరారం గ్రామానికి గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఫారెస్ట్ అధికారులు గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా గుంతలతో తొవ్విస్తున్నారు. జెసిబి ద్వారా ఇష్టానుసారంగా గుంతలు తీస్తుండడంతో మిషన్ భగీరథ పైపులైను ధ్వంసం అవుతుంది. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జూన్, జూలై నెలల్లో నాటవలసిన మొక్కలను సమయంగానీ సమయం అక్టోబర్ నెలలో నాటుతుండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారుల సమక్షంలో పైప్ లైన్ గుర్తించి జాగ్రత్తగా గుంతలతోవాల్సింది. కానీ ఇస్తానుసారంగా జెసిబి ద్వారా గుంతలు తవ్వుతుండడంతో పైపు లైన్ ధ్వంసమై వీరారం,తుమ్మల చెరువు తండా తదితర గ్రామాలకు నేటి సరఫరా కావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటీ సరఫరా అంతరాయం లేకుండా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు భరోసా ఎగవేతపై, బీఆర్ఎస్ నిరసన సెగ



**శాయంపేట అక్టోబర్ 20 ప్రజా జ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మరియు భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశానుసారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు రైతు భరోసా ఏగవేతపై నిరసన సెగ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు వర్షాకాలంలో ఇవ్వాల్సిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలి, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని, ఎన్నికల హామీల ప్రకటించిన విధంగా అన్ని రకాల పంటలకు బోనస్ ప్రకటించాలని అన్నారు. ఆరుగ్యారెంటీలోని కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, మహిళలకు స్కూటీ, 2500 రూపాయలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నీరు పుష్కలంగా ఉండి పంటలు బాగా పండుతున్నందున రైతు భరోసా వెంటనే ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరగపడి తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గడిపె విజయ-విజయ్, మాజీ సర్పంచులు అరికెళ్ల ప్రసాద్, గజ్జెల లావణ్య-రాజు, గుండెకారి రజిత ,శానం మంజుల-పరమేశ్వర్, శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్, గాదె రాజేందర్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, పసుల ప్రవీణ్ కుమార్ మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, రైతుబంధు సమితి అధ్యక్షులు కర్రు ఆదిరెడ్డి, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, సీనియర్ నాయకులు సావుళ్ల కిష్టయ్య ,దూదిపాల రాజిరెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, కరుణ్ బాబు, పొడిశెట్టి గణేష్, కర్ణాకర్, దైనంపల్లి సుమన్, కూతాటి రమేష్, దేవన్న, రాజు, సుభాష్, తిరుపతి రెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, సమ్మిరెడ్డి, సుధాకర్, దూలం నాగరాజు, కోసరి రాజు, రత్నాకర్, బోడకుంటి సురేందర్ , కుసుమ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతి కుటుంభంలో వికసించిన తేలుకంటి సౌజన్య

*ఆలింపూర్ గ్రామంలో తేలుకంటి సౌజన్యను ఆదర్శంగా తీసుకోవాలి
*జిల్లాలోనే టీచర్ గా నాలుగవ ర్యాంకు సాధించడం అభినందనీయం
*పంచాయతీ జేఏసీ జిల్లా నాయకులు కొమురవెల్లి శ్రీనివాస్



**బచ్చన్నపేట అక్టోబర్ 20( ప్రజాజ్యోతి):** పేద మధ్యతరగతి కుటుంభంలో వికసించిన కుసుమం తేలుకంటి సౌజన్య అని గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలం లోని అలింపూర్ గ్రామ తోటి ఉద్యోగి కారోబార్ తేలు కంటి మురళి.విజయ చిన్న కుమార్తె 2024 డీఎస్సీ లో నెల రోజులు ఇంట్లోనే చదివి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా జాబ్ సాధించినందుకు గాను ఆమెను తల్లితండ్రులు తేలు కంటి మురళి విజయలను ఘనంగా శాలువాలతో సన్మానం చేసారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కారోబార్ గాతక్కువ వేతనంతో కుటుంబాన్ని వెళ్ళదీస్తూ ముగ్గురు కుమార్తెలను.ఒక కుమారుడిని చదివించి పలువురికి ఆదర్శంగా నిలిచారాని అన్నారు స్పెషల్ ఏడ్యుకేషన్ లో ఎస్ జిటి ఉద్యోగం పొందిన సౌజన్య గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. జనగామ జిల్లాలోనే 4 వ ర్యాంకు సాధించి అటు ఉరుకు.ఇటు తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చిందాన్నారు.చదువుకు. ఉద్యోగానికి పేదరికం అడ్డురాడని నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు కొండ లలిత.గొల్లపల్లి బాబుగౌడ్.ముక్క నాగయ్య.గుజ్జుక శ్రీనివాస్. వనం చంద్ర శేఖర్.కాళ్ళ ప్రభాకర్. టేకులపల్లి రాజు. శ్రీనివాస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరిస్తే పోరాటాలు తప్పవు



- ఇందిరమ్మ కమిటీలలో అన్ని పార్టీలకు అవకాశం ఇవ్వాలి
- సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

**మరిపెడ,అక్టోబర్20 (ప్రజా జ్యోతి)** ప్రజలకు అనేక వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీల విధానాలని అనుసరిస్తుందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఊరిస్తుందని, హామీలను విస్మరిస్తే ప్రజా పోరాటాలు తప్పవని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. ఆదివారంమండలంలోని అబ్బాయి పాలెంలో గ్రామ శాఖ మహాసభ జిన్నా లచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముందుగా పార్టీ సీనియర్ నాయకులు జినక ఎర్ర వెంకన్న ఎర్రజెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా పాల్గొన్న వీరయ్య మాట్లాడుతూ డిసెంబర్ 8 నాటికి కాంగ్రెస్ గెలిచి సంవత్సరం పూర్తవుతుందని,నెల రోజుల్లోనే పేదలందరికీ ఇల్లు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.ఇండ్లు ఇవ్వకుండా ఈగోచ్చే అగొచ్చే అంటూ కాలం గడుపుతున్నారంటూ వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇచ్చినప్పటికీ ఎన్ని ఊర్లకు ఆర్టీసీ బస్సులు ఉన్నాయో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఉన్న బస్సులను కోత విధించారాన్నారు.అంతేగాక ప్రతి మహిళకు నెలకు 2500 చెల్లిస్తామని ప్రకటించారు. కానీ నేటికీ ఆచరణకు నోచుకోలేదని ఆరోపించారు. వ్యవసాయ కూలీల పని దినాలు రోజురోజుకు పడిపోతున్న పరిస్థితి ఉందని,వారందరికీ సంవత్సరానికి 12,000 అకౌంట్లో చెల్లిస్తామన్నారు .

**కానీ అమలు చేయలేదన్నారు.**

రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో వేయలేదని, కౌలు రైతుల గురించి ప్రభుత్వం మాట్లాడటం లేదని నేడు వ్యవసాయ రంగమంతా కౌలు రైతుల మీదనే ఆధారపడి సాగుతుందని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల కు అధికారులను నియమించిందని, ఆ కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాబోయే కాలంలో ప్రజా పోరాటాలతోనే ప్రభుత్వ మెడలు ఓంచుతామని హెచ్చరించారు. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో స్థానిక సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గ్రామంలో యువకులు ఎక్కువగా ఉండటం వల్ల చెడు అలవాట్లకు గురికాకుండా వారికి అంబేద్కర్ భవనం కమిటీ హాలు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ మిషన్ భగీరథ తాగునీరు ఇంటింటికి కనెక్షన్లు ఇవ్వాలని తదితర అంశాలపై ఇంకా మహాసభలో మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు నందిపాటి వెంకన్న,బాణాల రాజయ్య, మరిపెడ పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న, మండల నాయకులు తాటికొండ అనంతచారి,కొండ ఉప్పలయ్య, జిన్న మాధవి,నందిపాటి ఉప్పలమ్మ,ఎర్ర వెంకన్న, కెవిపిఎస్ నాయకులు బాణాల ఎల్లయ్య,గంగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**- శాఖకార్యదర్శిగా కొండా ఉప్పలయ్య**

మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో సిపిఐ (ఎం) 9వ మహాసభ లో నూతన కార్యదర్శిగా కొండ ఉప్పలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మరో 10 మంది సభ్యులతో కమిటీ ఎన్నుకున్నారు. నాకు అవకాశం కల్పించిన జిల్లా, మండల నాయకులకు కొండ ఉప్పలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసా ఉన్నట్లా..? లేనట్లా..?

-చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్



**మొగుళ్లపల్లి అక్టోబర్ 20 ప్రజాజ్యోతి:** బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతుబంధు కింద ఇచ్చే 10 వేలు రైతులకు ఏమాత్రం సరిపోవడం లేదని..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని ఎన్నికల ముందు ప్రగల్బాలు పలికి.. రైతులకు 2 లక్షల రుణమాఫీతో పాటు రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని మాయమాటలు చెప్పి రైతుల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని, అదేవిధంగా రైతు భరోసా ఉన్నట్లా..? లేనట్లా..? ఏదో విషయాన్ని రైతులకు తెలియజేయాల్సిన అవసరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు బీఅర్ఎస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు నేతృత్వంలో మండల కేంద్రంలో నిరసన చేపట్టి, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్యలు మాట్లాడారు. 6 గ్యారంటీలతో 420 హామీలను ఇచ్చి ప్రజలను, రైతు భరోసా..రైతు రుణమాఫీ పేరుతో రైతులను, రెండు లక్షల ఉద్యోగాల పేరుతో విద్యార్థులను, యువకులను మభ్యపెట్టి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీరందరిని నిట్టనిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా నిధులను వెంటనే రైతుల అకౌంట్లో వేయాలని, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 2500 ఇప్పటి వరకు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని కేసీఆర్ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే..కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వాటిని అమలు చేయకపోగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిసిల్ల గ్రామ మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నరహరి వెంకట్ రెడ్డి, కొర్కిశాల మాజీ సర్పంచ్ దానవేని రాములు మరియు వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి సదస్సును జయప్రదం చేయండి...

* బిసి జిల్లా అధ్యక్షులు చొప్పరి శేఖర్ విజ్ఞప్తి...



**కేసముద్రం,అక్టోబర్20(ప్రజాజ్యోతి):** ఈనెల 28న హైదరాబాదు లోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చొప్పరి శేఖర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు ఆయన కేసముద్రం మండలంలోని సిపిఐ కార్యాలయం ధర్మన్న భవన్లో బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు మడతనారాయణ, దాసరి లింగ స్వామి తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల కాలంలో బీసీలు రాజకీయ వివక్షతకు గురవుతూనే ఉన్నారని, బీసీల మధ్య ఐక్యత లేకపోవడం మే దీనికి ప్రధాన కారణం అని స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు గత ప్రభుత్వం 25 శాతానికి కుదిరించిందని, కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం కుల గణన చేపడుతామని ప్రకటించడం హర్షనీయమని కులగణన చేపట్టి సాధ్యమైనంత తొందరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని అలాగే త్వరలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దారిద్ర రేఖకుదిగువలజీవిస్తున్న బీసీలకు ముందుగాఇండ్లు నిర్మాణంచేపట్టాలని, జాతీయస్థాయిలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి రెండు లక్షల కోట్లనిధులుఏర్పాటుచేయాలనిఈ సదస్సునిర్వహిస్తున్నారు ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావుగారుమాజీ రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తదితర నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

* మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్...
* అనంతరం ఉప్పరపల్లి గ్రామంలో మృతుల కుటుంబాలకు పరామర్శ...



**కేసముద్రం, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి శివారు మేఘ్యా తండాకు చెందిన లకావత్ మౌనిక (23) శనివారం మధ్యాహ్నం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది.ఈ సమాచారం తెలుసుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ గారు ఈరోజు మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి,అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో వారు ఫోన్ ద్వారా మాట్లాడి ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు.అదే విధంగా ఉప్పరపల్లి గ్రామంలో బోనగిరి ఎల్లమ్మ మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.ఇదే గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ముత్తిరెడ్డి గారు ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,టిపిసిసి సభ్యులు దశ్రు నాయక్,సీనియర్ నాయకులు బండారు దయాకర్,చిదురాల వసంత్ రావు,వేముల శ్రీనివాస్ రెడ్డి,కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి,కొరుకొండపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్,ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,నాయకులు భూలోక్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,బానోత్ వెంకన్న,తరాల సుధాకర్,బోడ విక్కి,ఎండి.తాజొద్దిన్,అరిగే విజేందర్,పరిపూర్ణ చారి, సందీప్,మెట్టు రవీందర్ రెడ్డి,పల్స రాకేష్,బైరి రాజు,ఉపేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

*బచ్చన్నపేట ఎస్సై ఎస్ కే హమీద్




**బచ్చన్నపేట అక్టోబర్ 19( ప్రజాజ్యోతి):** అక్రమంగా పిడిఎస్ బియ్యంను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె హమీద్ తెలిపారు.శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తుండగా పిడిఎస్ బియ్యంను కొనుగోలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి 2 మోటార్ సైకిళ్ళతో పాటు1.50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను పట్టుకున్నామని ఎస్ ఐ హమీద్ తెలిపారు.వీరు యాదాద్రి జిల్లా రాజాపేట మండలం పుట్టగూడెం కు చెందిన భూక్యా నగేష్, మూడవత్ దుర్గా ప్రసాద్ లు రెండు టీవీఎస్ ఎక్సెల్ వాహనాలపై కొనుగోలు చేస్తున్నారని అక్రమంగా పిడిఎస్ బియ్యంను కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఇద్దరి పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

## ఉద్యమకారుల సంగం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మండల కమిటీ అధ్యక్షులుగా ఎనగందుల శ్యామసుందర్ ఉపాధ్యక్షులుగా హపా వట్ పంతులు నాయక్. ఏం డి గుం షావలి ప్రధాన కార్యదర్శి నాగెండ్ల భాస్కర్. సహాయ కార్యదర్శి గుడుగుల వెంకన్న. తేజావత్ సంతోష్ నాయక్.కోశాధికారి చిలుముల యాకయ్య. సలహాదారులు అబ్బోజు రామ్మోహన్ ఆచారి. ఎండి నయీమ్. ప్రచార కార్యదర్శి మంద యాకూబ్ రెడ్డి. తదితరులను ఎన్నుకున్నారు.

## కార్యకర్త కుటుంబానికి భీమా చెక్కు అందించిన చల్లా

* ౨ లక్షల ప్రమాద భీమా అందించిన మాజీ ఎమ్మెల్యే



**దామెర, అక్టోబర్ 20, (ప్రజా జ్యోతి):** అకాల మరణం చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రమాద భీమా చెక్కును పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అందించారు. ఆదివారం హనుమకొండ లోని ఆయన గృహంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చిల్ల తిరుపతి గత జూన్ నెలలో ప్రమాదవశాత్తు అకాల మరణ చెందడం జరిగింది. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరు చేయించిన రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును తిరుపతి కుటుంబసభ్యులకు అందచేశారు. పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న కార్యకర్తలు అకాల మరణం చెందితే ఆ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకే కేసీఆర్ ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా చేపించడం జరిగిందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

* కరపత్రమును ఆవిష్కరణ



**రాయపర్తి మండలం అక్టోబర్ 20 ప్రజా జ్యోతి.** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో రాయపర్తి మండల అధ్యక్షుడు ఉబ్బని సింహాద్రి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బొల్లం రామ్ కుమార్ ఈనెల 25న జరగబోయే మాలల మహా పాదయాత్ర కరపత్రమును ఆవిష్కరణ ఆదివారం చేసి అనంతరం అయన మాట్లాడుతూ రాజ్యాంగంలో అంటరాని కులాలన్నింటిని కలిపి సమూహంగా చూపుతు సామాజిక కోణంలో ఆర్టికల్ 341లో అంబేద్కర్ రిజర్వేషన్లను పొందుపరిచారు కానీ నేడు ఆర్థిక కోణాన్ని చూపుతూ మనువాదులంతా ఏకమై దళితులని విభజించాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. మాలలు చరిత్రలో యోధులుగా, రాజులుగా ఉన్నారే కానీ దొంగలుగా లేరు. ఈ చారిత్రక సత్యాన్ని ప్రజా క్షేత్రంలో నిలపడానికి రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25న మొదటి విడతగా మాలల పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు ఉసిల్ల ఉదయ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు కమూటం వీరస్వామి, జిల్లా యూత్ నాయకులు ఉబ్బనిమధు, మండల యూత్ అధ్యక్షులు ఉబ్బనినవీన్, రాయపర్తి మండల మాల కుల సంఘము ప్రతినిధులు ఉబ్బని వెంకటేశం, ఉబ్బని ఉప్పలయ్య,బల్లెం యాదగిరి, చీపురు సారయ్య, పంజా సురేష్, బండ ఉప్పలయ్య, ఉబ్బని రాజు, ఉబ్బని యాకయ్య,కోరిపెల్లి యాకయ్య,బల్లెం మనోజ్ ,ఉబ్బని రాజేష్, ఉబ్బని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి మండలం అక్టోబర్ 20 ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో బి.ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకారపు సాయిలు భార్య ఆకారపు ఉపేంద్ర అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, అంతిమ యాత్రలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి పార్టీ ముఖ్య నాయకులు చిప్ప శ్రీను, ఆకారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అమలుకాని పారా స్పోర్ట్స్ 2% రిజర్వేషన్

### కేంద్రంలో అమలు అవుతున్న రాష్ట్రంలో అమలు కానీ పారా స్పోర్ట్స్ పాలసీ

### అంతర్జాతీయ దివ్యంగా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు



గరిడేపల్లి అక్టోబర్ 20(ప్రజా జ్యోతి): హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పారా స్పోర్ట్స్ 2% రిజర్వేషన్ అమలుకాలేదని అంతర్జాతీయ దివ్యంగా వాలీబాల్ క్రీడాకారుడు అమరారపు సైదులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్నటువంటి ఉద్యోగ నియామకాలలో దివ్యంగా క్రీడాకారులకు అన్యాయం జరుగుతున్నది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా మరలా మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తున్నాము, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో 2% రిజర్వేషన్లు క్రీడా విభాగంలో దివ్యంగా క్రీడలను అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. దివ్యంగా క్రీడాకారుల కోసం జీవో నెంబర్ 74 ప్రకారం తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (%ూూ%) లో భాగంగా స్పోర్ట్స్ విభాగంలో పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ పంచాయతీ కార్యదర్శి (%జీూ%) ఉద్యోగ నియామకాలకు గత ప్రభుత్వం జారీ చేసినటువంటి అట్టి ఉద్యోగం నోటిఫికేషన్ 2760/%జూ= ు =జు%/82/2017 ను తేది:16-09-2021 విడుదల చేసిన ఈ నోటిఫికేషన్ కు మేము అర్హులము అయినప్పటికిని గత ప్రభుత్వం మమ్మలను అనర్హులుగా గుర్తించింది. ఇట్టి నోటిఫికేషన్ ఆధారంగా గత ప్రభుత్వం మేము ఏ విధంగా అనర్హులమని తెలియజేయాలని కోరుతూ రాగుల నరేష్ యాదవ్ మరియు నలుగురు సభ్యులతో కలిసి 74 జీవో ప్రకారం మేము ఎట్లా అనర్హులమని తెలియజేయాలని చాలెంజ్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ నెంబర్: 28501/2021 తేది: 12-11-2021 కేసు వేశాము. మా తరపున వాదించినటువంటి న్యాయవాది అడ్వకేట్ భార్తీకర్ ఆకాష్ కుమార్ మా కేసుకు సంబంధించినటువంటి అన్ని ఆధారాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అందించినాడు ఇట్టి కేసుకు సంబంధించినటువంటి అన్ని కోణాలలోనూ కేసును పున: పరిశీలన చేసినటువంటి అప్పటి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల్ భూయాన్ పిటిషన్ నెంబర్: 28501/2021 జీవో నెంబర్: 74 ప్రకారం పారా స్పోర్ట్స్ తీర్పును దివ్యంగా క్రీడాకారులకు అనుగుణంగా తేది: 26-05-2023న తీర్పును వెలువడించారు. అప్పటినుండి నేటి వరకు కూడా దివ్యంగా క్రీడా పాలసీని అమలు చేయకపోవడం వలన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించెటువంటి క్రీడా విభాగ ఉద్యోగ నియామకాలలో గ్రూప్స్-1, 2, 3, 4 మరియు వివిధ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో అర్హత కలిగినటువంటి దివ్యాంగ క్రీడాకారులకు అన్యాయం జరుగుతున్నదన్నారు. కావున ఇట్టి విషయాన్ని తమరు సహృదయంతో పరిశీలించి మా దివ్యంగా క్రీడాకారులకు న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుతం మనం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వము నిర్వహిస్తున్నటువంటి గ్రూప్ 1 లో అర్హులైన దివ్యంగా క్రీడాకారులము నష్టపోతున్నాము తక్షణమే నష్టపోయిన దివ్యంగా క్రీడాకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

## కౌలు రైతులకు ఎకరానికి 15.000ఇవ్వాలి బి ఆర్ ఎస్ డిమాండ్

భువనగిరి,అక్టోబర్ 20(ప్రజాజ్యోతి): ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని భువనగిరి పట్టణం లోని ప్రిన్స్ చౌరస్తా,వద్ద బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి సీఎం



రేవంత్ రెడ్డి,దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులకు,ఎకరానికి 15000 రూపాయల చొప్పున మూడు పంటలకు రైతు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాల పంటకు రైతు బందు ఇవ్వకపోవడం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తామని అధికారం లోకి వచ్చి నట్టేట రైతులను ముంచుందని తీవ్రంగా విమర్శించారు. అలాగే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ,రాష్ట్ర మరియు జిల్లా పట్టణ,మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

మర్రిగూడెం,అక్టోబర్,20(ప్రజా జ్యోతి): మండలంలోని తూర్పు తండాకు చెందిన బిచ్చ నాయక్ ఇటీవలే బైక్ యాక్సిడెంట్లో మృతి చెందాడు. అతనికి ఇద్దరు పిల్లలు కలరు. దీంతో మృతుని కుటుంబం



శోకసముద్రంలో ఉన్నారు. విషయం తెలుసుకున్న మృతుడు తనతో కలిసి పదవ తరగతి చదువుకున్న స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 55వేలు మరియు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతో పాటు కలిసి విద్యనభ్యించిన బిచ్చ నాయక్ తిరిగి రాలేదనీ తెలిసి విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దు

హాలియా,అక్టోబర్20 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి రోడ్లపై వీధి వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపారు. అంగడి కారణంగా హాలియాలో ఆదివారం అధిక రద్దీ ఉ ండడం.. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుండడంతో వీధి వ్యాపారులకు గతంలో మున్సిపాలిటి,పోలీస్ సిబ్బంది పలుమార్లు హెచ్చరించారు. మున్సిపాలిటీ ఆదేశాలు బేఖాతర్ చేసి రోడ్లపై



యధావిధిగా వ్యాపారాలు చేపట్టడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో హాలియా మున్సిపాలిటీ ఆదేశానుసారం ఎస్ ఐ సతీష్ రెడ్డి ఫుట్ పాత్ పై వీధి వ్యాపారం చేస్తున్న వ్యాపా రస్తులకు పలు సూచనలు చేసి జరిమానాలు విధించారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్ చారి, బిల్ కలెక్టర్ శ్రీశైలం గౌడ్, పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి నిరసన

### ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన తుంగతుర్తి

తుంగతుర్తి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) రైతు భరోసా కోసం రైతుల పక్షాన భారత రాష్ట్ర



సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సూచనల మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీనిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. వానాకాలం పంట సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు ను ప్రభుత్వం ఎగ్గొట్టింద ని, అన్నారు వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు.




ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రుణమాఫీ చేసే వరకు, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్న సర్కారు... నేటికి దానిని ఇవ్వలేక చతికిల పడిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేక పోయిందని ఎద్దేవా చేశారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన 10 నెలలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గాజుల యాదగిరి, మల్లెపాక రాములు, కొండగడుపుల నాగయ్య, చింతకుంట్ల మనోజ్, వెంకటేష్, గోపగాని శ్రీను, ఉప్పలయ్య, దశరథ, గుడిపాటి వీరయ్య, బొంకురి మల్లేష్, సాయి కిరణ్, యాకు నాయక్, మోహన్ లాల్, మధు,తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాటల గారడీ ప్రభుత్వం

### రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలి

### రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 20, (ప్రజాజ్యోతి) : తన మాటల గారడిలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తున్నారని రాష్ట్ర సర్పంచ్ సంఘాల జేఏసీ అధ్యక్షుడు



సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు పండించారని తెలిపారు. అయినా ఈ పంటకు ఇప్పటి వరకు రైతు భరోసా నిధులను విడుదల చేయలేదని ఆరోపించారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని చెప్పి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి సంవత్సరం గడుస్తున్న నేటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాయ మాటల గారడీలతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ప్రజలకు దాదాపు 420 హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా హైడ్రా పేరుతో హైదరాబాదులో డ్రామాలాడుతున్నాడని విమర్శించారు. మూసి పరివాహక ప్రాంతం చుట్టూ వేలాది మంది పేదలు నివసిస్తున్నారని తెలిపారు. హైడ్రా పేరుతో వచ్చే నిధులను కాజేయడానికే మూసీలో పేదలందరినీ వెళ్లగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ హైడ్రాకు పలు సూచనలు చేశారని, పేదలకు నష్టం చేయకుండానే మూసిని పునర్వ్యవస్థీకరణ చేయవచ్చునని సూచించినట్లు తెలిపారు. రేవంత్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా డ్రామాలాడడం తగదన్నారు. వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేయాలని, రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేష్, నాయకులు వడ్డేపల్లి రాములు, శ్రీరాముల నరసింహ, జక్కిడి ధన్వంత రెడ్డి, శివరాత్రి సాగర్, నల్పరాజు స్వామి, జక్కడి యాదిరెడ్డి, జక్కర్తి పాపయ్య, పాండురంగా నాయక్, కట్టెల బిక్షం, మైళా యాదిరెడ్డి, తెలంగాణ బిక్షం, రాసాల వెంకటేష్, ఉప్పల ఆంజనేయులు, దర్శనం నరసింహ, గడ్డం పెంటయ్య, జినుకల రఘు, గడ్డం నరేష్, బొడ్డుపల్లి గాలయ్య, ఎడ్ల సత్తయ్య, జానీ, సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న జరిగే బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలి - బీసీ జేఏసీ

మిర్యాలగూడ, అక్టోబర్ 20,( ప్రజాజ్యోతి ): నవంబర్ 3న మిర్యాలగూడ లో జరుగనున్న బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ జెఏసి నాయకులు కోరారు. ఆదివారం



మిర్యాలగూడ బీసీ భవన్ లో జెఏసి నాయకులు కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీసీ నాయకుల సన్నాహక సమావేశం లో మారం శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్ లు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీ లకు దక్కాలని,బీసీ లకు రాజ్యాధికారం దక్కాలని,చట్ట సభల్లో బీసీ లకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లతో బీసీ మేధావులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్. కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐ ఏ ఎస్ చిరంజీవులు, మేకపోతుల నరేందర్ గౌడ్, తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం తో బిసి ల భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన బీసీలకు సరైన న్యాయం జరుగట్లేదని అన్నారు. బీసీ లను అన్ని పార్టీలు ఓట్లేసే వారిగానే చూస్తున్నాయని అన్నారు.



రాజ్యాధికారం కోసం బీసీలంత ఏకమై పోరాటం కొన సాగించాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే నెల మూడవ తారీకున జరిగే సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండిఅన్ని బీసీసంఘాలు, కుల సంఘాల,ప్రజా సంఘాల నాయకులు,ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో రాపోలు పరమేష్, చిరుమరి కృష్ణయ్య, నాగార్జున చారి, బంటు సైదులు, పొదిల శ్రీనివాస్,తిరుమలగిరి అశోక్, పుప్పాల సత్యం సార్, దాసరాజు జయరాజు, బంటు కవిత, సత్యనారాయణ, నల్లగంతులు నాగభూషణం, పొదిల సైదులు, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అవుతుందన్నారు. రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తమ ప్రభుత్వం మద్దతు ధర, రైతు భరోసా ఇస్తుందన్నారు. రైతులు ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతుల నుంచి ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్ రకం రూ. 2320, బి గ్రేడ్ రూ. 2300 మద్దతు ధర పొందాలని, ధాన్యం విక్రయించిన వారంలోగా రైతుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. రైతుల తో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంతరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం



చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వెంకటేశ్వర్లు, సీసీ గడ్డం గిరి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సొసైటీ డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పులుగుజ్జ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,నాయకులు దాసరి శ్రీను, మిట్ట గడుపుల అనుక్, రాంబాబు యాదవ్, కలకోట్ల మల్లేష్, అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై భీఆర్ఎస్ పోరుబాట

### సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

హాలియా,అక్టోబర్20(ప్రజా జ్యోతి) : రైతు భరోసా పై భీఆర్ఎస్ మరోసారి పోరుబాట పట్టింది. ఆదివారం హాలియా పట్టణంలో భీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదేశానుసారం రాస్టోరోకో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. రైతు భరోసా ఇవ్వమని చెప్పిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇచ్చిన మాట మేరకే రైతులకు తక్షణం రైతు భరోసా అమలు చేయాలని గులాబీ శ్రేణులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు,పట్టణ పార్టీ కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,సురభి రాంబాబు,రావుల లింగయ్య, రావులపాటి ఎల్లయ్య,షేక్ హుస్సేన్,బందిలి పెద్ద సైదులు, బొడ్డుపల్లి మురళి,రెడ్డిపల్లి జానకి రాములు,దుండిగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాలి

### ప్రధాన రహదారిపై ధర్నా కు దిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

### ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

ఆత్మకూర్ ఎం అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి) ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులకు ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా వరికి బోనస్ ఇవ్వకుండా తెలంగాణ సబ్బండ సమాజానికి ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న



కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిపక్షంలో ఉండి కెసిఆర్ ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోసిన రేవంత్ రెడ్డి ఈరోజు ప్రజలందరినీ మోసం చేసి మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా రైతులను మరియు తెలంగాణ సమాజాన్ని మోసం చేసి అరాచక పాలన సాగిస్తున్న రేవంత్ సర్కారుకి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎం మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొంతం యాకోబ్ రెడ్డి,జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి స్థానిక ఎంపీటీసీ యాస కవిత, మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు నాగరాజు, మండల నాయకులు కాలే మల్లేష్, పరుశరాములు, మైసయ్య, అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి, సామ నరేందర్ రెడ్డి గాజుల వెంకన్న మేడి వెంకన్న విద్యార్థి నాయకులు గడ్డం సతీష్ మాధ నరేష్ మాద శ్రీధర్ లోడి ఉపేందర్ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్ కుమార్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కోరే వెంకన్న, పాశం ప్రభాకర్ రెడ్డి, మాజీ రైతు కోఆర్డినేటర్ నాతి రాజు గౌడ్ మరియు అన్ని గ్రామాలకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు యువజన నాయకులు రైతులు కార్యకర్తలు.... పాల్గొన్నారు

# నేడు పోలీసుల అమరవీరుల దినోత్సవం

**కవి,లెక్చరర్**
**ఉమాశేషారావు**

**బిక్కనూర్ అక్టోబర్ 20(ప్రజాజ్యోతి).** ప్రపంచమంతా నిద్రపోయిన మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్ పండుగలను పబ్బాల్ని త్యాశించి ప్రజల కోసం జీవించి మరణించే పోలీసులకు మన మందరం కృతజ్ఞతా పూర్వకం గా ఉండాలి. వారిలో నూతనో త్తేజాన్ని స్ఫూర్తిని నింపడానికి అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినం జరుపుతారు. 1959 చైనా దురాక్ర మనను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టిన రోజు. ఈ సమరం లో ఎంతోమందిసైనికులుఅమ రులయ్యారు. ఆరోజును పుర స్కరించుకుంటూ విధినిర్వహ ణలోఅసువులు బాసినపోలీసు యోధుల త్యాగాలనుస్మరించు కుందాం దేశ సరిహద్దుల్లో సైని కుల అమరులైన రోజు ఇది 1959 అక్టోబర్ 21న లడక్ సరిహద్దుల్లో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో విరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు.వా రి స్మృతి చిహ్నంగా జరుపుకుం టున్న ఈఅమరవీరులసంస్మర ణకు 64 ఏళ్లు. దేహంలోగుండె దేశం లోపల పోలీసులు గుండె వంటి వారు. సమాజానికి ఆర్థికంగా వ్యక్తిగతంగా రక్షణ కల్పి స్తారు. ఇక్కడ ఒక విషయాన్ని మనం గమనిస్తే పోలీసు ఉద్యో గాల్లో బడుగు బలహీనషెడ్యూల్ కులాలు తెగల ప్రజలు కింది స్థాయి ఉద్యోగాల్లో పని చేస్తు



న్నారు. వామపక్ష తీవ్రవాదం సిద్ధాంత పరంగా సమాజ స్థాపనలో భాగంగా చట్ట రహితం గాజరుపుతున్నపోరులోఇరువురు మధ్యల జరుగుతున్న ఎన్కౌంటర్లలో పొట్ట తిప్పల కోసంపనిచేసేపోలీసులుమరణి స్తున్నారు.వివిధ రక్షణ కొరకునిర్వహణలోగాయాలు,ప్రాణాలు కొల్పుతున్నారు. అధికారుల ఒత్తిడి గంటలకు సంబం ధం లేకుండా చేసే వృత్తి వల్ల తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి కారణంగాఅనారోగ్యసమస్యలు ఎదుర్కొంటున్నారు. పోలీ సులు అందరినీ పరిగణలోకి తీసుకుంటే 80 శాతం మంది తలనొప్పి బిపి మధుమేహం మెడ వెన్నునొప్పి ఇలా ఏదో ఒకసమస్యతోబాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే తెలుపు తున్నాయి.హోంగార్డు,కానిస్టేబుల్ ,హెడ్ కానిస్టేబుల్ పరిస్థి తి మరీ దారుణం డ్యూటీకి వచ్చింది మొదలుతిరిగిఇంటికి వెళ్లేంతవరకు విరామం లేకుం డా పనిచేయాల్సిందే బందోస్త డ్యూటీలో ఉన్న పాల్గొని వారి పరిస్థితి సరే సరి సిబ్బంది కొర తకారణంగాసెలవులుమంజూరు కాకపోవడంతో రాష్ట్రవ్యా ప్తంగా రోజు 40 మంది సిబ్బంది అనారోగ్యంతో విధులకు హాజరవుతున్నట్లు సమాచారం. ట్రాఫిక్డ్యూటీలునిర్వహిం చే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యా ధుల బారిన పడుతున్నారు. పోలీస్ సిబ్బందికి ముఖ్యంగా ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేకవైద్యు ల నియమించి ఎప్పటికప్పుడు చికిత్స అందించే విధానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి అయితే



పోలీసు వ్యవస్థలోకూ డా రాజకీయ జోక్యాల వల్ల ఉన్నత స్థాయి నుంచి కింది స్థాయి వరకు ఉన్న కొందరు ఉద్యోగులు చేసే చర్యలు పోలీ సు వ్యవస్థ పట్ల నమ్మకాన్ని తగ్గిస్తున్నాయి మనం ధైర్యంగా జీవిస్తున్నామంటే కేవలం పోలీ సులే ఫ్రెండ్లీ పోలీస్ ఏ కాదు వా రి అవసరాలు పెరిగిన ధరల ను బట్టి వేతనాలు ఖచ్చిత మైన పనిగంటలు సిబ్బంది కొరత లేకుండా ఎక్కువమంది నియమించాలి. విలువ కట్టలే నిసేవలందిస్తున్ననిజాయితీతో పని చేస్తున్న పోలీస్ సిబ్బందికి ఈ సమాజం ఎప్పుడు ఋణ పడి ఉంటుంది మరియుగౌరవి స్తుంది. పోలీస్ అమరవీరుల భౌతికంగా లేకున్నా ఎప్పుడు గుర్తుకు వస్తూనే ఉంటాయి.

## ఉద్యోగం సాధించిన యువతను ఘనంగా సన్మానించినా మాజీ సర్పంచ్



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 20(ప్రజాజ్యోతి):** ఇటీవల విడుదలైన డిఎస్సి ఫలితాలలో రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన కంఠం బాలకృష్ణ (ఎస్జిటీ), హైమాద్ పాషా (పిఈటీ), ఉమేరా పాతిమ (ఎస్జిటీ), లు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఏకర్ పాషా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామ యువతకు ఉపాధ్యాయ ఉద్యోగం రావడం చాలా గర్వంగా ఉందన్నారు అలాగే గ్రామంలోని యువకులంధరు వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క యువకుడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హైమాధ్, హాజీ ఖాన్, భుమేష్, రాఫీక్, నరేష్, గంగాధర్, సంతోష్ ,చింటూ, సాధిక్, కారామాత్ ,జలిల్, ఆసీఫ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**రాజంపేట, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలో నూతన ట్రాక్టర్ యూనియన్ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. గౌరవ అధ్యక్షుడిగా ఆముదాల రమేష్, అధ్యక్షుడిగా కట్ల కుంట్ల సిద్ధిరాములు, ఉపాధ్యక్షుడిగా చల్ల నవీన్, కోశాధికారిగా ఆకుల రాజు ఎండి ఇమ్రాన్ అలీ, ఎన్నికయ్యారు. సలహాదారులుగా బోయిని అంజనేయులు, పిట్ల నర్సింలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు ఆముదాల రమేష్, మాట్లాడుతూ, యూనియన్ స భ్యులు పరస్పర సహకారం ద్వారా యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్ నాయకుడు రమేష్ ఆరోపణలపై

* కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు



**రాజంపేట, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు అందాల రమేష్,చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బెస్త చంద్రం తీవ్రంగా ఖండించారు. ఆదివారం పత్రికలో వచ్చిన ఆరోపణలపై స్పందించిన బెస్త చంద్రం, రమేష్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవం మరియు నిరాధారమని అన్నారు. రమేష్‌కి ఇలాంటి విమర్శలు చేయడానికి నైతిక హక్కు లేదని, ఆయన గతంలో కబ్జాలు, హత్య కేసుల్లో ముడుపులు తీసుకున్నట్లు గ్రామ ప్రజలకు తెలిసిన విషయమని మండిపడ్డారు.బెస్త చంద్రం మాట్లాడుతూ, రమేష్ అనేక అవకతవకలకు పాల్పడి, రైతు వేదిక నిర్మాణంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని ఆరోపిం చారు. ఆయన ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ, రైతు బంధు, ఉచిత గ్యాస్, గృహజ్యోతి వంటి పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయనే భయంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఇలాంటి నిరాధార ఆరోపణలు మళ్లీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షుడు ఇమ్రాన్ అలీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఆముదాల సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొలుపుల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల ఉపాధ్యక్షులు బల్సిలాల్ నాయక్



**రాజంపేట, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డి నియోజకవర్గ రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బల్సిలాల్ నాయక్, ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఢిల్లీ ప్రయాణం నిమిత్తం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి పార్టీ కార్యాలయంకు చేరుకోవడంతో, బల్సిలాల్ నాయక్ పూల బుచ్చెస్‌తో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేతో సరసంగా మాట్లాడారు మరియు ఆయనను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమం పార్టీలో సానుకూల వాతావరణాన్ని సృష్టించింది మరియు నాయకత్వానికి ఉన్న మద్దతును స్పష్టం చేసింది.

## రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం



* మంత్రి జూపల్లి కృష్ణారావు
* జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం ...

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో ముఖ్యతిధిగా పాల్గొన జిల్లా ఇంచార్జి ఎక్స్చేంజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు,ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ హాజరయ్యారు. సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందని అన్నారు.ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో జిల్లాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి,సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ ముగిసిన రైతు భరోసాపై నిరసన

**రామారెడ్డి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వకుండా చేతులెత్తేసిందని, నిరసనగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై బారాస నాయకులు, రామారెడ్డి మండలంలో ఆదివారం నిరసన తెలిపారు. అధికారం లోకి రాక ముందు బారాస ప్రభుత్వం రైతులకు బిచ్చమిచ్చినట్టుగా ఎకరాన 10000/-ఇవ్వడం జరిగిందని, అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే 15వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు 15000/- రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నమ్మి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చారని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి పై ఆరోపించారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన 8 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 40 శాతం రుణమాఫీ చేసి రైతులను వంచించారని ఇంకా మిగతా రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా సీఎం డౌన్ డౌన్ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సీఎం దిష్టిబొమ్మను తగలబెట్టారు.




ధర్నా కార్యక్రమాలను కొనసాగించారు. ఈ సందర్భంగా నత్త నడకన సాగుతున్న గంగమ్మ వాగు పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క గంగమ్మ వాగు బ్రిడ్జి సరైన సమయంలో పూర్తికానందున ప్రయాణికులు, ప్రజలు, నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వివిధ రకాల భారీ వాహనాలు బోల్తాపడడం జరుగుతుందని ఇట్టి విషయంపై స్పందించిన బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ యొక్క కార్యక్రమంలో రామారెడ్డి మండల బి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు విషయంలో విపక్షాల ఆరోపణ సరైంది కాదు



**రామారెడ్డి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)** రైతుబంధు విషయంలో బిఆర్ఎస్ నాయకులు చేసినటువంటి ధర్నా ను ఖండిస్తున్నట్లు రామారెడ్డి మండలం కాంగ్రెస్ మాజీ యూత్ అధ్యక్షులు. చింతకుంట కిషన్ అన్నారు. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ పాలనలో ఎంత వరకు న్యాయం జరిగింది. దాన్ని మీరు నిరూపించడానికి సిద్ధమా. కాంగ్రెస్ పార్టీ నుండి మేము నిరూపించడానికి సిద్ధం అని ఇలాంటి ధర్నాలు ప్రభుత్వానికి కించపరచడమే, అన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం ...

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి)** వానాకాలం పంటకు సంబంధించిన రైతు బంధు డబ్బులు చెల్లించడం లేదని ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఆదివారం కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో, దోమకొండ గాంధీ చౌరస్తాలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.రైతులకు చెల్లించాల్సిన రైతుబంధును ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేసిందని ఆరోపిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుబంధు పదివేల నుండి 15 వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను నట్టేట ముంచిందని విమర్శించారు.





## ఎమ్మెల్సీ కోదండరామ్‌ని

* కలిసిన పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్ కు విచ్చేసిన ఎమ్మెల్సీ కోదండరామ్ ని 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కలిసారు. 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆలస్యంగా పోస్టింగ్ లు ఇవ్వడం వలన దాదాపు 9000 ల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు సిపిఎస్ విధానం లోకి వచ్చారని ఇలాంటి వారందరికీ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు అమలు చేయాలని సూచించిందన్నారు. దేశం లోని అనేక రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా 2003 ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేశాయని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు రవింధర్, విజయ్ కుమార్, గుత్ప ప్రసాద్, సురేందర్, శ్రీహరి, రామకృష్ణ, ప్రవీణ్ రెడ్డి, గంగాధర్, శ్రీధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి కిడ్నాప్ కథ సుఖంతం

* బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో : నిజామాబాద్ జిల్లా కేంద్ర జనరల్ ఆసుపత్రి నుంచి బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతమైంది.. నిజామాబాద్ 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 18న కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రానికి చెందిన రాజు, లక్ష్మీలు రాత్రి జీజీహెచ్ ఆవరణలో ఇద్దరు పిల్లలతో నిద్రించారు. నాందేడ్ జిల్లాకు చెందిన అంజూమ్ బేగం ఆమె పది సంవత్సరాల కూతురు, దుర్గప్రభు రావుబా మోహితే అను ముగ్గురు తల్లిదండ్రుల పక్కన నిద్రిస్తున్న మణికంఠ(1)ను ఎత్తుకుని వెళ్లిపోయారు. బస్టాండ్ వద్ద ఆటో మాట్లాడుకుని రైల్వేస్టేషన్ కు వెళ్లి నాందేడ్ వెళ్లేందుకు ప్రయత్నించారు. రైలు అనుకున్న సమయానికి లేకపోవడంతో ఆటోలో బోధన్ రోడ్డులోని నాందేడ్ కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో సీసీటీవీ పుటేజిల ఆధారంగా పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడిని కిడ్నాప్ చేసిన ఇద్దరు మహిళలపై ఏమైనా పాత కేసులు ఉన్నాయా అని విచారిస్తున్నామని తెలిపారు. వారిద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. బాలుడి కిడ్నాప్ కేసును చాకచక్యంగా చేదించడంలో ఏఎస్సై షకీల్, కానిస్టేబుళ్లు గంగారాం, అనూష, కేర్భాజి, రాములును అభినందించారు.

## రాజంపేటలో బీఆర్ఎస్ నాయకుల ఆందోళన

* సీఎం దిష్టిబొమ్మ దహనం



**రాజంపేట, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని రైతులు తీవ్రంగా విమర్శించారు. రైతు బంధు పథకం రైతుల ఆర్థిక భద్రతకు అత్యంత కీలకమని, దీన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయకపోతే, ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో నల్లవెల్లి అశోక్, బిక్కాజి బలవంతరావు, జూకంటి మోహన్ రెడ్డి, ఆముదాల రమేష్, కమలాకర్, బాలయ్య, శ్రీకాంత్, చింతల స్వామి, ఎంపిటిసి రాజు, భాస్కర్, శ్రీను, నర్సింలు రైతులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపల్లె తండా రోడ్డు దెబ్బతింది

* ప్రజలు ఎమ్మెల్యే స్పందన కోసం వేచి



**రాజంపేట, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లె తండా షేక్ శంకర్ తాండ,గ్రామంలో కేజీ వెల్ నడవడం వల్ల రహదారి పూర్తిగా దెబ్బతింది. ఈ సంఘటన కారణంగా బీటీ రోడ్డు పూర్తిగా వినియోగానికి అనర్హమై, గ్రామస్తులు ఆసుపత్రులు, పాఠశాలలు, ఇతర అత్యవసర సేవల కోసం ప్రయాణించడం కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం వెంటనే స్పందించి, రహదారి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్, ఈ సమస్యను పరిష్కరించి, తండాలకు నూతన బీటీ రోడ్లు నిర్మిస్తారని గ్రామ ప్రజలు గాఢంగా ఆశిస్తున్నారు.

## మిత్రుల ఉద్యోగ సాధన

* ఆనందం వ్యక్తం

**రాజంపేట, అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన 1999-2000 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు డీఎస్సీ, ఎసీజీటీ టీచర్ గా బి శ్రీనివాస్, మరియు ప్రవీణ్ కుమార్, ఉద్యోగం పొందారు. ఎస్ ఎస్ నాగర్ సొసైటీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌గా బాలరాజు, ఎంపిక కావడంతో, మిత్ర బృందం అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా, వారిని శాలువాతో సత్కరించడం జరిగింది, ఇది వారి విజయానికి సంబంధించిన ఆనందాన్ని పంచుకున్నారు.



## రైతు భరోసా రైతు బీమా వెంటనే అమలు చేయాలి



**కొమురవెల్లి,అక్టోబర్ 20,(ప్రజాజ్యోతి)** కొమరవెల్లి మండల బీఆర్ఎస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షుడు బిక్షపతి మాజీ జెడ్పిటిసి సిద్ధప్ప రాసులాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమండ్ల స్వామి గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి కొమురవెల్లి మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ లేని నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చేందర్ కొమురవెల్లి మండల బీఆర్ఎస్ నాయకులు తలారి కిషన్ సార్ల కిష్టయ్య బొంగు రాజేందర్ రెడ్డి విష్ణు నాగమల్ల శ్రీనివాస్ వంశీ మల్లేశం నాగమల్ల బిక్షపతి సత్యం శ్రీను చింటూ పాల్గొన్నారు.

## కొండపోచమ్మకు భక్తుల సందడి



**జగదేవపూర్, అక్టోబర్20(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో కొండపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం కొమురెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు మధ్యాహ్నం కొండపోచమ్మకు ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, నాయకులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కనకయ్య, లక్ష్మణ్, సుధాకర్, హరి, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## మాటల ప్రభుత్వమే చేతల ప్రభుత్వం కాదు

**- పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి**



**జగదేవపూర్, అక్టోబర్20(ప్రజాజ్యోతి)** రైతు భరోసా ఇస్తామని అబద్ధాలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వలేక అబద్ధాలతో కాలం గడుపుతున్నారని పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. వానకాలం పంటలు పండి రబీ సీజన్ మొదలైనప్పటికీ నేటికీ రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వకపోవడం దారుణం అన్నారు. అలాగే రెండు లక్షల రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత మొదలయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బుద్ధ నాగరాజు, కవిత శ్రీనివాస్ రెడ్డి, మహేష్,గణేష్,రామచంద్రం, వెంకట్ నర్స్,దర్గయ్య, కనకయ్య, శ్రీనివాస్, భాస్కర్, ప్రశాంత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమావేశం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1972-75 బీఎస్సీ ఎంపీసీ బ్యాచ్ విద్యార్థుల స్వర్ణోత్సవ సమావేశం ఆదివారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డిని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శాలువా కప్పి సత్కరించారు. సుమారు 50 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారందరూ తమ అనుభూతులను పంచుకున్నారు. ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రథమ అధ్యక్షులు నందిని సిధారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఎం. నాగభూషణం, బిజెపి నాయకులు వంగ రామచంద్రా రెడ్డి, విహెచ్ పీ తెలంగాణ పూర్వ ఆర్గనైజర్ గాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కొమురవెల్లి అంజయ్య, జయసూర్య , నరసింహ చారి, గౌరయ్య, కాపర్తి లక్ష్మీనారాయణ, విజయకుమార్, తిరుపతిరెడ్డి, అంబయ్య, వాసుదేవరావు, రామచంద్రమూర్తి, పి. లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రావు, నరసింహారెడ్డి, వంగ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రైతు వ్యతిరేక ప్రభుత్వంకు చరమ గీతం పాడాలి

**-మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**



**తొగుట, అక్టోబరు 20( ప్రజా జ్యోతి ):** ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు చరమ గీతం పాడాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తొగుటలో రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు ఇస్తామని, కౌలు రైతులకు, రైతు కూలీలకు సైతం భరోసా అందిస్తామని హామీ ఇచ్చి , నేడు వానాకాలం భరోసాకు మంగళం పాడారన్నారు. రబీ కి సైతం కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాతనే ఇస్తామనడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ ఉంటే ఎకరానికి రూ.10 వేలు అయినా వచ్చేవని నేడు రేవంత్ ను నమ్ముకుంటే వొచ్చే 10 వేలు రాకుండా పోయాయన్నారు. డిసెంబరు 9 న 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు మోసం చేశారన్నారు. నాడు వరి ధాన్యంకు రూ.500 బోనస్ అని చెప్పి నేడు సన్న వడ్లకు ఇస్తామని రైతులకు డోఖా చేశాడన్నారు. తెలంగాణ రాగానే కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఎక్కడో ఉన్న గోదావరి జలాలు తీసుకువచ్చి తెలంగాణ ను కెసిఆర్ సస్యశ్యామలం చేశారన్నారు. 8 గంటల కరెంటు స్థానంలో 24 గంటల కరెంటు, రైతుకు పెట్టుబడి సహాయం కింద రైతు బంధు, రైతుబీమా, చెరువు, కుంటల ప్రక్షాళన చేసి రైతు బాంధవుడిగా నిలిచాడన్నారు. కరోనా సమయంలో ఆర్థిక సమస్యలు ఏర్పడినా సమయానికి రైతు బంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రైతు బంధు ద్వారా రైతులకు పెట్టుబడికి ఎరువులు, విత్తనాలు, కూలీల కోసం ఆసరాగా ఉండేవని, నేడు బంద్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు ఒక్కరేమిటి సబ్బండ వర్గాలు సమస్యలతో తల్లడిల్లుతంటే వారికిచ్చిన హామీలు పరిష్కరించకుండా మూసీ ప్రక్షాళన పేర రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రజలకిచ్చిన హామీలు పరిష్కరించకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మాయ మాటలు చెప్పి మోసం చేసిన రేవంత్ రెడ్డి కి ప్రజా క్షేత్రంలో బుద్ధి చెప్పాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య కోరారు.. ఇప్పటికే తెలంగాణ ప్రజలు ఎం కోల్పోయామో గ్రహించారన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉండేవారని, నేడు కష్టాలకు గురవుతున్నారన్నారు. కేసీఆర్ రెండు పంటలకే రైతు బంధు ఇస్తున్నారని, నేను మూడు పంటలకు ఇస్తామని రేవంత్ మాట్లాడి నేడు మోసం చేశాడని, రైతుల ఉసురు పోసుకుంటున్నాడన్నారు. రైతు బంధు డబ్బులు వాడుకొని పాక్షికంగా రుణమాఫీ చేశాడని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. ఈసందర్భంగా వానాకాలం రైతు భరోసా ఇవ్వాలని, రుణమాఫీ 100 శాతం అమలు చేయాలని,ప్రజలకిచ్చిన హామీలు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, వెల్పుల స్వామి, సుతారి రమేష్, బక్క కనకయ్య, కంది రాంరెడ్డి, మంగ నర్సింహులు,ఎల్లం, లక్ష్మిరెడ్డి, బైరాగౌడ్, అరుణ్ కుమార్, యాదగిరి, రాజయ్య, శివయ్య, శ్రీనివాస్, వెంకట్, బాల్ రెడ్డి, కనకయ్య, వెంకట్ రెడ్డి, అనిల్, నరేందర్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి , భూపాల్ రెడ్డి , రమేష్, మధుసుదన్ రెడ్డి,వెంకటయ్య, రమేష్ గౌడ్, సుతారి రాములు, నర్సింహులు, గణేష్, స్వామి, పులిందర్ రెడ్డి,నరేందర్, జహంగీర్, మోతె రాజయ్యతో పాటు పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షక నిరుపేదలకు అండగా సిపిఎం పార్టీ




**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్**

**చేర్యాల ప్రజాజ్యోతి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న కార్మికులకు, కర్షకులకు, నిరుపేదలకు అండగా నిలిచేది ఎర్రజెండా నేనని ఎర్ర జెండా కార్మిక కర్షక నిరుపేదల విముక్తి కోసం నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం పార్టీ సిద్దిపేట పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ పిలుపు నిచ్చారు. ఆదివారం రోజున పొరండ్ల భాస్కర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ లో ముఖ్యఅతిథిగా రాళ్ల బండి శశిధర్ పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో తమ రెక్కల కష్టంతో చెమటోడ్చి సంపదను సృష్టించే కార్మిక, కర్షక నిరుపేదలు అడుగడుగునా దోపిడీకి గురవుతున్నారని, ప్రైవేటీకరణ, కార్పొరేట్ విధానాల ను అనుసరిస్తూ దోపిడీదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతో కార్మికుల, కర్షకుల నిరుపేదల హక్కులను కాలరాస్తున్నాయని దీన్ని వ్యతిరేకిస్తూ కార్మికులకు కర్షకులకు నిరుపేదలకు వీరికి అండగా నిలిచేది ఒక్కటే ఎర్రజెండా సిపిఎం పార్టీ ఏనని ఈ సిపిఎం ఎర్రజెండాను గుండెలకు అద్దుకొని సిపిఎం నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని పోరాడాలని అలా పోరాడిన నాడే మన కార్మికుల, కర్షకుల నిరుపేదల కష్టాలు దూరమవుతాయని పిలుపునిచ్చారు. ఆకునూరు గ్రామంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను సిపిఎం పార్టీ కార్యకర్తలు గ్రామంలో ఐక్యంగా ఉండి ప్రజల మద్దతు తో పోరాటాలతో గ్రామ సమస్యలను పరిష్కరించుకోవలన్నారు. దొండకాయల సంపత్ ను సిపిఎం పార్టీ ఆకునూరు గ్రామ శాఖ కార్యదర్శిగాఎన్నుకోవడం జరిగింది. అని గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగా పొరండ్ల భాస్కర్‌ను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యుడు బోయిని మల్లేశం, మండల కమిటీ సభ్యులు స్వర్గం శ్రీకాంత్, మాద ఐలయ్య, కోడెల కనకయ్య, పోషమైన రాజయ్య , కడారి మల్లయ్య, మాద మల్లయ్య, నరేష్, చిన్న సంపత్, చిగుళ్ల చంద్రయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శనివారం రాత్రి సీనియర్ జర్నలిస్ట్ జనంసాక్షి సిద్దిపేట బ్యూరో మన్నె వెంకటేష్ సోదరుడి వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను వారి ఇంటికి వెళ్లి నరేష్ కుమార్ -రుచిత లను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్మెన్ మంజుల రాజానర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల. సాయిరాం, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, బి ఆరెస్ పట్టణ అధ్యక్షుడు కొండం. సంపత్ రెడ్డి, బి ఆరెస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు రెడ్డి. ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్స్ శ్రీనివాస్ యాదవ్, సుందర్, అరవింద్ రెడ్డి, యువజన నాయకులు జువ్వన్న. కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక ప్రభుత్వంకు చరమ గీతం పాడాలి

- రైతులకు రైతు భరోసా వెంటనే అందించాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఆరు ఖగ్యారెంటీల అమలు చేయడంలో విఫలం
- రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ



**రాయపోల్ అక్టోబరు 20( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలన చేస్తూ రైతులకు రైతు భరోసా తో పాటు రుణమాఫీ గృహలక్ష్మి తదితర పథకాలను సంవత్సరం గడిచిన ఇప్పటివరకు అమలు చేయలేదని రాయపోల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని రైతులకు రైతు భరోసా రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన అన్నారు బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపోల్ మండల కేంద్రంలోని రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగాబిఆర్ఎస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు ఇస్తామని, కౌలు రైతులకు, రైతు కూలీలకు సైతం భరోసా అందిస్తామని హామీ ఇచ్చి , నేడు వానాకాలం భరోసాకు మంగళం పాడారన్నారు. రబీ కి సైతం కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాతనే ఇస్తామనడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ ఉంటే ఎకరానికి రూ.10 వేలు అయినా వచ్చేవని నేడు రేవంత్ ను నమ్ముకుంటే వొచ్చే 10 వేలు రాకుండా పోయాయన్నారు. డిసెంబరు 9 న 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు మోసం చేశారన్నారు. నాడు వరి ధాన్యంకు రూ.500 బోనస్ అని చెప్పి నేడు సన్న వడ్లకు ఇస్తామని రైతులకు డోఖా చేశాడన్నారు. తెలంగాణ రాగానే కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఎక్కడో ఉన్న గోదావరి జలాలు తీసుకువచ్చి తెలంగాణ ను కెసిఆర్ సస్యశ్యామలం చేశారన్నారు. 8 గంటల కరెంటు స్థానంలో 24 గంటల కరెంటు, రైతుకు పెట్టుబడి సహాయం కింద రైతు బంధు, రైతుబీమా, చెరువు, కుంటల ప్రక్షాళన చేసి రైతు బాంధవుడిగా నిలిచాడన్నారు. కరోనా సమయంలో ఆర్థిక సమస్యలు ఏర్పడినా సమయానికి రైతు బంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రైతు బంధు ద్వారా రైతులకు పెట్టుబడికి ఎరువులు, విత్తనాలు, కూలీల కోసం ఆసరాగా ఉండేవని, నేడు బంద్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు ఒక్కరేమిటి సబ్బండ వర్గాలు సమస్యలతో తల్లడిల్లుతంటే వారికిచ్చిన హామీలు పరిష్కరించకుండా మూసీ ప్రక్షాళన పేర రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రజలకిచ్చిన హామీలు పరిష్కరించకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మాయ మాటలు చెప్పి మోసం చేసిన రేవంత్ రెడ్డి కి ప్రజా క్షేత్రంలో బుద్ధి చెప్పాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య కోరారు.. ఇప్పటికే తెలంగాణ ప్రజలు ఎం కోల్పోయామో గ్రహించారన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉండేవారని, నేడు కష్టాలకు గురవుతున్నారన్నారు. కేసీఆర్ రెండు పంటలకే రైతు బంధు ఇస్తున్నారని, నేను మూడు పంటలకు ఇస్తామని రేవంత్ మాట్లాడి నేడు మోసం చేశాడని, రైతుల ఉసురు పోసుకుంటున్నాడన్నారు. రైతు బంధు డబ్బులు వాడుకొని పాక్షికంగా రుణమాఫీ చేశాడని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. ఈసందర్భంగా వానాకాలం రైతు భరోసా ఇవ్వాలని, రుణమాఫీ 100 శాతం అమలు చేయాలని, ప్రజలకిచ్చిన హామీలు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో రాయపోల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజి రెడ్డి మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్ కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు బుజ్జి బాల్ నర్స్ మాదాస్ నవీన్ మాదాసు మురళి గల్వ జీవన్ రెడ్డి సుంచనకోట మహేష్ గౌడ్ రాజనర్సు సందీప్ రెడ్డి పెయింటర్ రవి రఘుపతి రెడ్డి తుడుం మల్లేశం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి



**జహీరాబాద్, అక్టోబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం మండలంలో ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ డీఆర్పీ రమేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్గోయి, మచ్నూర్ గ్రామాలలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కళాజాత బృందం కళాకారులు ఆటాపాటల ద్వారా హెచ్‌వీఐ, సుఖవ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి గ్రామంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించి వాటి వివరాలను రహస్యంగా ఉంచుతామని వారు ప్రజలకు వివరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఎమ్మెల్యే




- కొనింటి మానిక్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**జహీరాబాద్, అక్టోబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశానుసారం ఆదివారం శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఆర్టీసి బస్ స్టాండ్ మెయిన్ రోడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాటను తప్పినందుకు ఈ వర్షాకాలం రైతుబందును ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే డిసెంబర్ 9వ తారీఖున 7500రూపాయలు రైతు భరోసా కింద ఇస్తామని చెప్పి ఈ వర్షా కాలం రైతుబంధు మొత్తానికే ఇవ్వట్లేదు అని చావు కబురు సల్లగా చెప్పినట్లు నిన్న మంత్రి ప్రకటించడం సిగ్గుచేటు అని ఆరు గ్యారెంటులు అములు చేస్తున్నాం అని ప్రగల్భాలు పలుకుతూ కాలయాపన చేయడం సరికాదని, ఇందిరమ్మ ప్రజా పలనాలో రైతులకు రైతు బరోసా లేదు వృద్ధులు, వికలాంగులకు, ఒంటరి మహిళ లకు 4వేల రూపాయలు పెంచుతాం అన్న పెన్షన్ లేదు. ప్రతి మహిళకు 2,500 వారి కాతల్లో జమ చేస్తామని చేయడం లేదని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ అవద్దాల మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోయిన ఇంత వరకు అమలు చేయడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, పాక్స్ చైర్మన్ లు స్రవంతి అరవింద్ రెడ్డి మచెందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, మాజి మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు నారాయణ, మాజి సొసైటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మాజి డైరెక్టర్ లు ,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు మండల పార్టీ కమిటీ సభ్యులు మాజి సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు గ్రామ పార్టీ అధ్యక్షులు ,కమిటి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే యంబిఎస్సీ 57 కులాల నిరసనదీక్షకు

- హోలియదాసరి కులస్తులు తరలిరండి



**జహీరాబాద్, అక్టోబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్)** దళితుల్లో అత్యంత వెనుకబడ్డ షెడ్యూల్డు కులాలు 57 యంబిఎస్సి సమస్యల పరిష్కారం కోసం నేడు అక్టోబర్ 21న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వేంకటేశం మోచి ఆధ్వర్యం లో జరిగే నిరసనదీక్షకు సం గారెడ్డి జిల్లాలోని 57 ఎంబిఎస్సీ ఉప కులాల ప్రజలు హోలి య దాసరి జాతీ కులస్తులు వేలాదిగా తరలిరావాలని ఎస్సీ 57 కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు టేకుమట్ల గణేశ్ హోలియ దాసరి పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ 20 11 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుతం 2024 లో కుల గణనన జరిగిన తరువాత నూతన జనాభా లెక్కల ఆధా రం గానే వర్గీకరణ చేసి ఎస్సీ 56 కులాలకు 7 శాతం రిజర్వే షన్స్ కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చేవెళ్ళ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎంబిఎస్సీ 57 ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ కులప త్రాలను ఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దార్ ల ద్వారానే ఇవ్వా లని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కమ్మలి వెంకటేశం, వాటం నర్సింలు, టేకుమట్ల దశరథ్, చిన్న సాయన్న, రాంశెష్టి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మేధావి వాల్మీకి మహర్షి

-మహర్షి వాల్మీకి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఎంఆర్

తాండూర్ అక్టోబర్ 20ప్రజా జ్యోతి :-

ప్రపంచ మేధావి వాల్మీకి మహర్షి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని శ్రీ మహర్షి వాల్మీకి మందిరం




(ఆలయం) లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణంలో వాల్మీకి మహర్షి ఆలయం ఉండటం అందరికీ కూడ ఆదర్శం అన్నారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచిన మహర్షి వాల్మీకి రామాయణాన్ని రచించి నేటి తరాలకు సైతం ఆదర్శంగా నిలిచారన్నారు. వాల్మీకి వర్గాల సమస్యలకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే , కమ్యూనిటీ హాల్ ని నిర్మించెందుకు తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్లు రాము, ప్రభాకర్ గౌడ్, బోయ రవి రాజ్, నాయకులు బొట్టు నర్సిములు, రొంపల్లి సంతోష్ కుమార్,పలువురు ప్రజా ప్రతినిధులు స్థానికులు ఉన్నారు.

# శ్రీ కోటేశ్వర బాలవిహార్ ఉన్నత పాఠశాల ప్రారంభం

-దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా తాండూర్ ఎమ్మెల్యే బీఎంఆర్

తాండూర్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి :-

పాత తాండూర్ లో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ కోటేశ్వర దేవాలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





పేర్కొన్నారు. ఆదివారం నాడు శ్రీ కోటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే , అనంతరం ఆలయానికి సంబంధించిన బాలవిహార్ ఉన్నత పాఠశాల నూతన భవనంను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఆలయానికి మైక్ సెట్ అందజేయడం జరుగుతుందన్నారు. ఆలయం అభివృద్ధితోపాటు బాలవిహార్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేయించి పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తానన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాలరెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ ఆలయ పునఃప్రారంభ మహొత్సవాలు

సంగారెడ్డి అక్టోబర్ 20 (ప్రజా జ్యోతి)

మండలకేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభం మహొత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం మూలవిరట్ ఆంజనేయస్వామికి మాన్యుసూక్తముచే అభిషేకం, ప్రత్యేక





పూజాకార్యక్రమాలు, భక్తులు భక్తిశ్రద్దలతో భజన చేసుకుంటూ ప్రతి ఇంటినుండి మహిళలు నిండుకలశాలను తీసుకువచ్చి డప్పుచప్పుళ్ల మధ్య పురవిధులగుండా ఊరేగింపు నిర్వహించి దేవిదేవతలకు అభిషేకం చేయడం జరిగింది.అలాగే అర్చకులు స్వస్తి వాచనము, మంటప దేవతహొమం, మహాగణపతిహొమం, పురుషసుక్త,శ్రీసూక్త, రుద్ర, మాన్య హొమం,దేవత విగ్రహాలకు స్థాపాణము,శ్యయది వాసము,పుష్ప పలది వాసము,మహాహారతి ఇచ్చి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# మా గ్రామంలోని ప్రభుత్వ భూమిని కాపాడండి

-109 సర్వేనంబర్ లో 26 ఎకరాలు మాకే కావలి

-ఎమ్మెల్యే బిఎంఆర్ ను కోరిన సిరిగిరిపేట గ్రామస్తులు

తాండూర్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి :-

మా గ్రామానికి చెందిన 26 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించి మా కే చెందే విదంగా చూడాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని ప్రజా భవన్ కార్యాలయంలో కలిసిన సిరిగిరి పేట్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. మా గ్రామానికి చెందిన భూమిని మా కే చెందే విదంగా చూడాలని ఎమ్మెల్యే కు లిఖితపూర్వకంగా విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ శివారులో గల 109 సర్వే నెంబరు లోని 26 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశామని హద్దులు ఏర్పాటుచేయడం సరికాదన్నారు. మాభూమి మాకే కావాలి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేసిన మేము అండగా నిలుస్తాం కానీ ప్రైవేటు వ్యక్తులు వస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు మాకు అండగా నిలిచి మా గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని మాకు ఇప్పించండి అంటూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి గ్రామ యువకులు మొరపెట్టుకున్నారు. ఇట్టి విషయమై తాండూర్ సబ్ కలెక్టర్ తో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అవసరమైన మేరకు ప్యాక్సీ ద్వారా ముఖ్యమంత్రి కి చేరేలాగున యువకులందరం కలిసి ఏర్పాటు



చేసే కార్యక్రమానికి కూడా వెనకాడమన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు బిచ్చి రెడ్డి, భద్రప్ప, కొత్త పేట హన్మంత్, పరుశురాం, అన్నసారం బాలు, మొగులప్ప, మంత్రి విజయ్ కుమార్,బెస్తా శాంతు కుమార్ తదితరులు ఉన్నారు.

# మాల మాహనాడు అంబేద్కర్ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి సన్మానం

పరిగి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):

పరిగి పట్టణ కేంద్రంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి. వెంకటయ్య, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యం ల పాటుపడాలని అన్నారు. గ్రామాలలో విద్యకు, విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటూ వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పరిగి



ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన రాజేందర్ ఎస్ .ఎ సోషల్, ఎస్జిటి గా గోవర్ధన్, వెంకట్ దాస్ , నవీన్ కుమార్, రజిత ఉపాధ్యాయులుగా అలాగే ఎంబిబిఎస్ సీట్ సాధించిన నితీష్ లను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్ల మనకు ఉద్యోగాలు రావడం జరిగింది కాబట్టి ఉద్యోగాలు వచ్చినవారు మహనీయుల ఆశయ సాధన కోసం, బహుజనుల అభివృద్ధి కోసం విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం పాటుపడాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినటువంటి టైం ,టాలెంట్, ట్రెజరీ, సమాజానికి ఇవ్వాలని అదేవిధంగా మీరు కూడా విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు సర్వతో ముఖా అభివృద్ధి కోసం, అదేవిధంగా సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం మండలాధ్యక్షులు యాదయ్య, పూడూరు మండల అధ్యక్షులు ఎం శంకరయ్య, కుల్కచెర్ల మండల అధ్యక్షులు విజయకుమార్, దోమ మండల అధ్యక్షుడు రాజు, చౌడాపూర్ మండల అధ్యక్షులు రాము, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనల్లి శ్రీనివాస్, పరిగి నియోజకవర్గ అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్షులు నీరటి నర్సింలు, ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు, అంబేద్కర్ విజ్ఞాన వేదిక కార్యవర్గ సభ్యులు, దోమ వెంకటేష్ కానిస్టేబుల్, రమేష్ ముజాహిద్పూర్, హనుమప్ప, నాయకులు రాములు సయ్యద్పల్లి, పాలెపల్లి నర్సింలు, కోళ్ల యాదయ్య, మాల శ్రావణ్ కుమార్, మాటుగూడెం సురేష్, సుల్తాన్పూర్ స్వామి, అంజయ్య, ఉమ్మెంతల్ నరేష్, పులింగ వెంకటేష్, కుల్కచర్ల శ్రీను, మల్లేష్, రాజేందర్, నరేష్,ఎల్ శ్రీనివాస్, రాంచేందర్, యాదయ్య, వెంకటేష్, నరేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన ఉపాధ్యాయులను సన్మానించిన

బిర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి (రాజు పటేల్)

బషీరాబాద్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో రవీందర్ సింగ్ నివాసం నందు ఆదివారం రోజు నూతనంగా 2024 సంవత్సరంలో ఎంపికైన ఉ



పాధ్యాయులు రాజు, ఎల్లప్ప, సంజీవరెడ్డి, ప్రవీణ్ కుమార్, సురేష్, రమేష్, రాఘవేందర్ రెడ్డిలను మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆదేశాల ప్రకారంగా బషీరాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి (రాజు పటేల్). పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా శాలువ పూలమాలతో నూతన టీచర్లను సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంలో నూతన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విజయం అనేది ఏముంది ఈ ప్రపంచానికి నిన్ను పరిచయం చేస్తుంది, కానీ ఒక్కసారి ఓడిపోయి చూడు ఈ ప్రపంచం ఏమిటో తెలుస్తుంది కష్టపడింది ఏమి రాదు మన కష్టం ఎప్పటికీ వృధా కాదు అని అన్నారు. మేము ఎన్ని రోజుల నుంచి ఎదురుచూసినటువంటి డీఎస్సీ 2024లో ఉపాధ్యాయులుగా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మా విజయం వెనుక మా గురువులది మా తల్లిదండ్రులది ఎంతో ప్రోత్సాహం ఉందని అన్నారు.ఈ సన్మానాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుకి ఇక్కడికి వచ్చిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా బషీరాబాద్ మండలంలో ఎంపికైన ఉపాధ్యాయులకు ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామీణ స్థాయిలనుంచి వచ్చినటువంటి మీరు మట్టిలో మాణిక్యం కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తికి ఎంపికైనందుకు మన మండలానికి మీ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు గ్రామీణ స్థాయిలో నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ పాఠశాలలకువారి పిల్లలను పంపిస్తారు వారికి చక్కటి బోధన అందించి మంచి ప్రయోజకులుగా చేయాలని అన్నారు. ముందు ముందు కూడా మీకు మంచి ప్రమోషన్లతో వెళ్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మునీందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పాండురంగారెడ్డి, వెంకట్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,సునీల్ ప్రసాద్,రవీందర్ సింగ్,నర్సింలు,మహేష్,భారతి తన్వర్, అంజిలప్ప.భీమప్ప, శ్రీను, బుజ్జప్ప, కమలాకర్,వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దిడిచిన సేద్యం.. రైతు ఏడ్చిన రాజ్యం..

కాంగ్రెస్ సర్కారుపై మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజం

రైతు సమస్యలను గాలికి వదిలేసారంటూ విమర్శలు

మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతు భరోసా ఎత్తివేతకు నిరసనగా ధర్నా

నందిగామ, అక్టోబర్ 20(ప్రజాజ్యోతి):

ఎద్దును విడిచిన సేద్యం... రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడవు.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలన అలాగే ఉంది. బీఆర్ఎస్ సర్కార్ రైతుల కోసం చేపట్టిన పథకాలన్నింటినీ కాంగ్రెస్ ఒక్కొక్కటిగా రద్దు చేస్తుంది. రైతు భరోసా ఎత్తివేత కూడా ఇందులో భాగమే.. అంటూ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజమెత్తారు. షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు రైతు భరోసా ఎత్తివేతను నిరసిస్తూ ఆయన ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమా, చెరువుల ప్రక్షాళన లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కానీ అధికారంలోకి వస్తూనే రైతు భరోసాను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా పథకాలను కూడా నీరుగారిచే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం 420 హామీలు ఇచ్చిందని, ఇప్పటిదాకా ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని స్పష్టం చేశారు. అటు రైతులను మోసం చేస్తూ, ఇటు సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ ప్రభుత్వం అందరిని కష్టాల వైపు నడిపిస్తుంది పేర్కొన్నారు. మూసి ప్రక్షాళన పేరిట ప్రస్తుతం మరో రాజకీయానికి కాంగ్రెస్ తెరలేపిందని అన్నారు. ఎంతో కష్టపడి ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకుందామని, తెలంగాణ ప్రజలకు కష్టం వస్తే భారాస చూస్తూ ఊరుకోదని అన్నారు. రైతు భరోసా తిరిగి పునరుద్ధ రించేదాకా తమ పోరాటం కొనసాగుతుంద న్నారు. ప్రజా పోరాటాలు తమకు కొత్త కాదని, ప్రభుత్వం తలవంచి అనుకున్న లక్ష్యాలను ప్రజల కోసం సాధిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



# జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు

- రోడ్డు ను పరిశీలించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు

పరిగి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి):

హైదరాబాద్ బీజపూర్ జాతీయ రహదారి 163 పై తరుచూ రోడ్డు ప్రమాదాలు



జరుగున్నందున, వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జాతీయ రహదారి 163 బీజాపూర్ నేషనల్ హైవే అథారిటీ అధికారులు నాందేవ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి చెన్గోముల్ ఎస్ఐ యస్. మధుసూదన్ రెడ్డి రహదారిని పరిశీలించారు. మన్నెగూడ చౌరస్తా, చీలపూర్ గేట్, పూడూరు గేట్, రాకంచెర్ల గేట్, సోమంగుర్తి గేట్ తోపాటు స్టీల్ ఫ్యాక్టరీ గేట్ వద్ద రోడ్డు ను పరిశీలించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా రాంబుల్ స్ట్రిప్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, స్టడ్స్ లను రెండు రోజులలో ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందని చెన్గోముల్ ఎస్ఐ యస్. మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# పోలీసు అమరుల త్యాగాలు మర్చిపోలేం

-బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్సీ గౌడ్

తాండూర్ అక్టోబర్ 20 ప్రజా జ్యోతి :

పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎన్నటికీ మర్చిపోలేమని బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్సీ గౌడ్ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం వారి ప్రాణాలను



లెక్కపెట్టకుండా పోరాడి అశువులు బాసిన పోలీస్ అమరుల త్యాగాలు ఎన్నటికి మరిచిపోలేమని కొనియాడారు. ప్రతి ఏటా అక్టోబర్ 21న జరుపుకునే పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జరుపుకునేలాగున ప్రభుత్వం ప్రకటించాలన్నారు. వారి త్యాగ ఫలితమే దేశాన్ని అన్ని విధాల అగ్రస్థానంలో పెట్టగలిగామన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకునేలా పాఠ్యాంశాలలో కూడా చేర్చాలని డిమాండ్ చేశారు.

# గచ్చిబౌలి డివిజన్ నవోదయ కాలనీవాసులు సమస్యలపై ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 20 (ప్రజాజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా నవోదయ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డుల ను వేయాలని,డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... త్వరలోనే నవోదయ కాలనీ లో పర్యటిస్తానని, నవోదయ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని,డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీ లో



అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు.నవోదయ కాలనీ లో అవసరమున్న చోట డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు .అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ సత్యనారాయణ,నవోదయ కాలనీ వాసులు వాసు,శేఖర్, రవి,వంశీ, సత్యం, భూపాల్ రెడ్డి, విజయ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 20(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం లోని మితిలా నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి ఫండ్స్ మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, బి.వెంకటేష్, శ్రీధర్, ఎండి గఫ్ఫార్ , ఆమీర్, అజయ్, ఆర్కే టౌన్షిప్ కాలనీ వాసులు సంతోష్, వినయ్ కుమార్, ఉదయ్ ఉల్జీ ఉదయ ,భాస్కర్ మేకల వెంకన్న , రంగనాథ్ వెంకటాలపాటి, సతీష్ దేశాయ్ రెడ్డి, శశిధర్, రమేష్ ,నాగరాజు, మురళి వేణు ,శ్రీనివాస్, ధనంజయ్ వలిపీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ లో ఐఏఎస్ ల ప్రత్యేక పూజలు

హుజురాబాద్, అక్టోబర్ 20, ప్రజాజ్యోతిజి

భక్తుల కొంగుబంగారంగా భావించే హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని నవగ్రహ సహిత శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో కరీంనగర్, అమరావతికి చెందిన ఐఏఎస్ మిత్రులు





ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయం మహిమల (విశిష్టత) గురించి తెలుసుకున్న ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఆలయాన్ని సందర్శించగా.. ఆలయ ప్రధాన పూజారి పందిళ్ళ భాస్కర్ శర్మ వారికి ప్రత్యేక పూర్ణకుంభ స్వాగతం పలికి... నవగ్రహ పూజలు, దోష నివారణ పూజలు, పుట్ట పూజ, నవరసాభిషేకము, కుంకుమ పూజలు తదితర ప్రత్యేక పూజలు వారిచే చేయించారు. ఆలయ ప్రత్యేకతను తెలుసుకొని తామే వచ్చినట్లు ఈ సందర్భంగా ఐఏఎస్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఆలయ సమీపంలో కళ్యాణ మండపం కావాలని వారిని కోరగా.. సంబంధిత మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్ వేసి ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. సుమారు గంట పాటు ఐఏఎస్లు ఆలయం వద్ద గడిపి ప్రత్యేక పూజలు చేయడంతో పలువురు ఆసక్తిగా వారిని తిలకించారు. వారి వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావును కలిసిన నూతన ఏజీపి దూడం ఆంజనేయులు

సుల్తానాబాద్ అక్టోబర్ 20(ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకమైన సీనియర్ న్యాయవాది దూడం ఆంజనేయులు ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే



చింతకుంట విజయ రమణారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే విజయ రమణారావు కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, మాజీ జడ్పీటిసి మినుపాల స్వరూప ప్రకాశరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వెగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకులు కుమార్ కిషోర్, అమిరిశెట్టి తిరుపతిలకు ఏజిపి ఆంజనేయులు కృతజ్ఞతలు

## క్రీడ రంగానికి అధిక ప్రాధాన్యత

- **ఉత్తర తెలంగాణ కేంద్రంగా భవిష్యత్తులో అతిపెద్ద స్టేడియం నిర్మాణానికి కృషి**
- **అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి నరేందర్ రెడ్డి**

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగానికి .అధిక ప్రాధాన్యత ఇస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రం లో ని ఓ సమావేశ మందిరం లో వ్యాయామ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా పీఈటీల నుండి పీడీలుగా పదోన్నతులు పొందిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీ తో గెలిపిస్తే ఉత్తర తెలంగాణ కేంద్రంగా అతిపెద్ద స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని వ్యాయామ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు ప్రహరీ గోడలు లేక అన్యక్రాంత మవుతున్నాయని వాటన్నిటికీ ప్రహరీ గోడలు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు.జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జిల్లా క్రీడా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ఎక్కువ మొత్తంలో సహాయ సహకారాలు అందించానని క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న మెరికల్లాంటి క్రీడాకారులకు ప్రోత్సాహాలు అందజేస్తూ ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు చట్టసభల్లో పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతర్పుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి: ఎండి యూనిస్ పాష
స్కూల్ గేమ్స్ కార్యదర్శి: వేణుగోపాల్
తెలంగాణ స్టేట్ పీఈటిపి స్టేట్ వైస్ ప్రెసిడెంట్
కొమ్ము రోజు కృష్ణ
బాబు శ్రీనివాస్
ఆర్. నరసయ్య తదితరులు ఉన్నారు...




# ప్రభుత్వ హాస్పిటల్ లో హాజరు...

### ప్రైవేట్ హాస్పిటల్ లో దందా..పేద ప్రజలకు అందని సర్కారు వైద్యం

### హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ డాక్టర్ చెగొండ శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



హుజురాబాద్, అక్టోబర్ 20, ప్రజాజ్యోతి

హుజురాబాద్ ప్రాంతీయ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ చెగొండ శ్రీనివాస్ తన డ్యూటీ టైములో వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరు వేసుకున్న తర్వాత డబ్బు సంపాదన ధ్యేయంగా పేద రోగుల బాగోగులు పట్టించుకోకుండా డ్యూటీని వదిలిపెట్టి వారి సొంత హాస్పటల్ జమ్మికుంటలోని వరుణ్ సాయి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో ఓపి చూస్తున్నారని మండిపడ్డారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు విలేకరులతో మాట్లాడుతూ, శనివారం రోజున హుజురాబాద్ ప్రాంతీయ ఏరియా హాస్పిటల్ కి తన ఆరోగ్య రీత్యా సుమారు ఒకటిన్నర గంటలకు వెళ్లానన్నారు. అక్కడ ఉన్న సిబ్బందిని డాక్టర్ ఎక్కడ ఉన్నారు అని అడగగా.. ఏమో అండి మాకు తెలియదు డాక్టర్ వస్తారు మీరు వెయిట్ చేయండని చెప్పడం జరిగిందన్నారు. జమ్మికుంటలో ఓపి చూస్తున్నారని తెలియగానే డీసీహెచ్ఓకి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా... సాయంత్రం 6 గంటలకు వచ్చిన డాక్టర్... వచ్చిన పేషంట్లతో దురుసుగా వ్యంగ్యంగా దుర్భాషలాడుతూ నువ్వు డిసిహెచ్ఓ కి ఫోన్ చేసి నా పైన ఫిర్యాదు చేస్తావా ఇక్కడి నుండి బయటికి వెళ్లిపో అని అరుస్తూ.. నువ్వు ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకోపో, ఎం చేసుకుంటావో చేసుకోపో అని వెళ్ళిపోయారన్నారు.




వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ హాస్పిటల్ సూపరి%శీ%టెండెంట్ పై డ్యూటీ డాక్టర్ చెగొండ శ్రీనివాస్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవలన్నారు. ఇట్టి విషయం పై తెలంగాణ సీఎంఓ, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రి ముందు నిరసన తెలుపడం జరిగిందన్నారు.

# రైతు భరోసా కోసం రోడ్డు ఎక్కిన బీ ఆర్ ఎస్ నాయకులు

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసన సెగ
- పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి
- ధర్నా రాస్తారోకో చేసిన బీఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట, అక్టోబర్20( ప్రజాజ్యోతి):

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద 15వేల రూపాయలు ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ



శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కే టి ఆర్ పిలుపు మేరకు జమ్మికుంట ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ పోనగంటి సంపత్ అధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు...
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే అని అన్నారు.కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం అని గత అసెంబ్లీ ఎన్నికలో కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని తెలిపారు.వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఈ ప్రభుత్వం ఎగ్గొట్టేసింది అని



అన్నారు.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది.రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది అని అన్నారు.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు అని అన్నారు.వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఎకరానికి 15వేల రైతు భరోసా ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, లింగారావు, అర్బన్ అధ్యక్షుడు రాజ్ కుమార్, పార్టీ నాయకులు లింగరావు,దిలీప్,పాతకాల రమేష్,మంద రాజేష్ కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే.

- వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై కోరుట్ల బిఆర్ఎస్ మైనార్టీ యూత్ అధ్యక్షుడు ఎండీ. అతీక్ ఆగ్రహం
- వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని ఎండీ. అతీక్ డిమాండ్



కోరుట్ల అక్టోబర్ 20 ప్రజాజ్యోతి

కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎండీ. అతీక్ మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది.
ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే విడిచి పెట్టే పరిస్థితి లేదు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు మొదలు పెట్టారు.. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ?
పేదల కడుపు కొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా?మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్ధాలు, మోసాలతో రైతులను దగా చేశావ్. కాంగ్రెస్ మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్. రైతులతో చెలగాటమాడితే విడిచి పెట్టే ప్రసక్తి లేదన్నారు. రుణమాఫీ మోసంచాలదన్నట్లు...
ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే.లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది.రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ను వదిలే ప్రసక్తే లేదన్నారు

# ఉమ్మడి జిల్లా ఖో ఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి.

- **సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**
- **ఉమ్మడి జిల్లా ఖో ఖో జట్ల ఎంపికకు విశేష స్పందన.**
- **హాజరైన 375 మంది బాలబాలికలు.**

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఖో ఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి కి ఎదగాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికల ఖో ఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి సుడా చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఇందులోని భాగంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ని హైదరాబాదులో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి జిల్లాకు ఒక క్రీడా పాఠశాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 375 మంది బాల బాలికలు ఈ పోటీలకు హాజరయ్యారన్నారు. పోటీల్లో ప్రతిభ చాటే క్రీడాకారులను ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు మహబూబ్నగర్లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక చేయనున్నామన్నారు. అనంతరం బాలబాలికలకు వేరువేరుగా ఖో ఖో పోటీలను నిర్వహించి ప్రతిపచాటున క్రీడాకారులను ఉమ్మడి జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఖో ఖో సంఘ సభ్యులు వంగపల్లి సూర్య ప్రకాష్, సిఐ ఆఫ్ పోలీస్ కుమారస్వామి, కట్ట సంతోష్ ఎస్.కె మొయినుద్దీన్, శివకుమార్, గెల్లు మధుకర్, సంధ్యా, కరుణాకర్, నవీన్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.



## సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

సుల్తానాబాద్, అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి): పద్మశాలి కుల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పద్మశాలి సేవ



సంఘం పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య అన్నారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీనగర్ లో దసరామేళ, పద్మశాలి ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమంలో వలస నీలయ్య ను దసరా మేళా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలిల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్తకు మురళి, ప్రధాన కార్యదర్శి రామచంద రావు, పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, గ్యాజంగి లక్ష్మణ్, ల తోపాటు అధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వెళ్లి కృష్ణా నదిలో మృతి

జమ్మికుంట, అక్టోబర్20( ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కర్ణాటక రాష్ట్రం



రాయచూర్ జిల్లా సమీపంలో దైవదర్శనానికి వెళ్లి కృష్ణా నదిలో పడి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం. సీతంపేట గ్రామానికి చెందిన పోతన రాజేంద్రమ్ సరస్వతి దంపతుల కుమారుడు వేణుగోపాల్ (38) ఈనెల 17న కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో కృష్ణానది సమీపంలో దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడానికి వెళ్లాడు..కృష్ణా నదిలో స్నానం చేసేందుకు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయాడు. రెండు రోజులుగా నది పక్కనే బ్యాగు ఉండటాన్ని చూసిన స్థానికులు సమీపంలోని యాపలదిండి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. దీంతో పోలీసులు విషయాన్ని మృతుడు వేణుగోపాల్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దాంతో వారు అక్కడికి వెళ్లి పోలీసుల సహకారంతో విచారణ చేపట్టగా సంఘటన స్థలం నుంచి 40 కిలోమీటర దూరంలో మృతదేహం లభించింది. దీంతో సీతంపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## రైతు భరోసా కోసం బీఆర్ఎస్ నాయకులు ధర్నాలి

ప్రజా జ్యోతి : జగిత్యాల్ ,అక్టోబర్ 20
వానకాలం ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇవ్వమని ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు..ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను



మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని . పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు %ొ %ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మరియు పట్టణ %దీ=ా% నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## రామయ్య సన్నిధిలో ఎస్పీ దంపతులు

భద్రాచలం, అక్టోబర్ 20 ప్రజాజ్యోతి : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజ్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద



పూజలు చేసిన అనంతరం గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, శ్రీ అభయాంజనేయస్వామివార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ సంజీవరావు, ఎస్సైలతో పాటు అర్చకులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, అక్టోబర్ 20 ప్రజాజ్యోతి :



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

## రైతు భరోసా ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

ఇల్లందు, అక్టోబర్ 20, ప్రజాజ్యోతి: రైతు భరోసా ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు



ఆరోపించారు. ఆదివారం స్థానిక పాత బస్టాండ్ వద్ద రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలు సరికాదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, నాయకులు సిలివేరి సత్యనారాయణ, దేవి లాల్ నాయక్, అజ్మీర బావు సింగ్, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, పరుచూరి వెంకటేశ్వర్లు, దాస్యం ప్రమోద్, అబ్దుల్ నబీ, యండి. జబ్బార్, యంటెక్ మహేందర్, రాచపల్లి శ్రీను, సన రాజేష్, ఆదూరి రవి, కాసాని హరి ప్రసాద్ యాదవ్, ఎలమందల వాసు, కడగంచి వీరస్వామి, కావేటి రమేష్, యులమద్ది రవి, దేరంగుల పోశం, చాంద్ పాషా, మునిగంటి శివ, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, సయ్యద్ బాబా, ఘాజీ, సర్దార్, సత్యనారాయణ, గడ్డి శ్రీను, ఈదుల ముత్తయ్య, నెమలి ధనలక్ష్మి, గంద్రతి చంద్రావతి, నారాయణమ్మ, పూనెం లింగమ్మ, సురేష్, అజ్మీర కవిత, బోడ రమేష్, అజ్మీర మంజి, మంచాల జాన్ బాబు, నునవతు లస్కర్, గుగులోతు బాలు, ఆంగోత్ మంగీలాల్, బానోత్ భద్రం, ములుగుండు ఉపేందర్ రావు, వజ్జ జ్యోతి, వర్ష అనసూర్య, బాలకృష్ణ, సాయన్న, శ్రీను, గడ్డం వెంకట్, కోంద్రు రవికాంత, బోడ బాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా భవాని మాత ఆలయంలో సహపంక్తి భోజనాలు

ఇల్లందు, అక్టోబర్ 20, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ సూచనల మేరకు ఆదివారం జెకె5 ఓసిలోని శ్రీ దుర్గా భవాని మాత ఆలయ కమిటి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా మహా చండీ యాగాన్ని నిర్వహించి, సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్ లు మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 20 వరకు నిర్వహించిన మహా చండీ యాగ కార్యక్రమాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (యంపి) మల్లెల సుబ్బారావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డిజియం (పర్సనల్) జివి మోహన్ రావు, మేనేజర్ పూర్ణ చందర్, గని సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, మహేష్, గుర్తింపు సంఘ డిప్యూటి జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శులు సంజీవ చారి, నవీన్, అధికారులు, ఉద్యోగులు, అలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.



## గిరిజన సమ్మేళనం ను జయప్రదం చేయండి

జూలూరుపాడు :అక్టోబర్ 20, ప్రజా జ్యోతి గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మ నాయక్ వర్ధంతి సందర్భంగా నవంబర్ 5నా ఖమ్మం లో జరిగే గిరిజన సమ్మేళనం ను జయప్రదం చేయాలనీ గిరిజన సంఘం నాయకులు భానోత్ మధు మాజీ ఎంపీటీసీ భానోత్ ఇశ్రా పిలుపునిచ్చారు
ఆదివారం కొమ్ముగూడెం లో గిరిజన సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి సంఘం లో వామపక్ష ఉద్యమానికి ఆకార్షితులై నాటి నుండి చివరి ప్రాణం పోయే వరకు అయన ప్రజా ఉద్యమాలు నిర్వహించారాని గుర్తు చేసారు జూలూరుపాడుకు మొదటి జడ్పీటీసీ గా కూడా పనిచేసారని అయన గిరిజన సంఘం ఏర్పాటు కు బీజం వేశారని మొదటి సరిగా ఉమ్మడి రాష్టం లోనే కూసుమంచి మండల కేంద్రంలో పది వేల మందితో భారీ భాహిరంగ సభ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని తరువాత కాలం లో తండలను గ్రామ పంచాయితీ లుగా చేయాలాని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేసారని, అన్నారు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు, గిరిజన సమస్యలు, పోడు పోరాటాలు ఖమ్మం లో బంజారా భవన్ నిర్మాణం లో కీలక పాత్ర పోషించారు అయన సేవలను స్మరించేందుకు అయన చేసిన సేవలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ గిరిజన సమ్మేళనం ను



ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమ్మేళనం లో గిరిజన సంస్కృతి, సంప్రదాయం నృత్యలు, భారీ స్థాయి లో ఉ ంటాయని గిరిజనులు పెద్ద స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు లకావత్ శ్రీను, భానోత్ రూప, భూక్యా బిచ్చు, భానోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలాకు ఇతరులకు స్థానం ఎలా ఇస్తారు

జూలూరుపాడు :అక్టోబర్ 20, ప్రజా జ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ఈరోజు భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి



ఖమ్మం జిల్లా అధ్యక్షులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భానోత్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర్లకు ఇందరమ్మ ఇళ్లల్లో కమిటీలుగా అవకాశం ఎలా ఇస్తారంటూ ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని ఆయన అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రతి గ్రామపంచాయతీలో గిరిజనులకు అవకాశం ఒక్క శాతం ఇచ్చి ఎస్సీ, బీసీ ఓసీలకు అత్యధిక స్థానాలు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు ఇలా గిరిజనేతరులకు అవకాశం ఇవ్వటానికి గల కారణం జీవో నెంబర్ %అశీ%.3 ని రద్దు చేయటమే దీనికి కారణం కనుక వెంటనే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 నీ అమలు చేసి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకే అవకాశం కల్పించాలని ఆయన అన్నారు అలా జరగకుంటే ఏజెన్సీలో గిరిజనలు బతకడమే కష్టంగా మారుతుందని ఆయన అన్నారు కావున తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ లను రద్దు చేసి మరలా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలకు కి ముగ్గురిని గిరిజనులు తీసుకొని ఎస్సి, బీసీలు అత్యధిక ఉన్న పంచాయతీలో ఒకరిని బిసి ఒకరిని ఎస్సీని ఇందిరమ్మ ఇండ్ల కమిటీలోకి తీసుకొని న్యాయంగా కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు అలా చేస్తేనే ఏజెన్సీ ప్రాంతంలో న్యాయంగా ఉంటుంది కావున తక్షణమే ఇప్పుడు ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీను రద్దు చేసి మరల కమిటీలను నిర్మించాలని ఆయన అన్నారు అలా కమిటీలను రద్దు చేయని పక్షంలో కోర్టుకు వెళ్లి మాకు రావలసిన గౌరవాన్ని హక్కులను కాపాడుకుంటానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు మండల అధ్యక్షులు భూక్యా చరణ్ నాయక్, ప్రసాద్ నాయక్, వెంకటేష్ నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### సారపాకలో ర్యాలీ కరపత్రాలు పంపిణీ

బూర్గంపాడు, అక్టోబర్ 20, ప్రజాజ్యోతి : మండలంలోని సారపాక లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలి. ఆదివారం సుందరయ్య నగర్ కాలనీ నుండి సారపాక సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం నాయకులు సరోజినీ, నాగమణి మాట్లాడుతూ ఈనెల 21,22, 23 తేదీల్లో కొత్తగూడెంలో జరిగే ఐద్వా నాలుగవ మహాసభలను విజయవంతం చేసీ అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.
ఈ మహాసభలలో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ ఐద్వా మహాసభ జాతీయ నాయకురాలు శ్రీమతి బృందా కారత్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి అరుణ జ్యోతి, తదితరులు పాల్గొని మహిళా సమస్యలపై







చర్చించుకున్నారు కావున బూర్గంపాడు మండలం నుండి అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు మహిళలు వంటింటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా శాఖ కార్యదర్శి ఎస్ కే అబిదా , నిమ్మల పద్మ ,దాసరి రాధా, రేపాకుల లక్ష్మి ,సాధికా, సరస్వతి, శ్యామల ,లతా, తిరుపతమ్మ ,వెంకమ్మ, ఆదిలక్ష్మి ,సుభద్ర ,పద్మ ,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండానే పాఠశాల భవన నిర్మాణం?

- ప్రభుత్వ స్థలామంటూ అనుమతి నిరాకరణ?
- టీ-పాస్ లో దరఖాస్తు చేసిన వైనం!
- ఆ నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకునేనా?

ఇల్లందు, అక్టోబర్ 20, ప్రజాజ్యోతి: సాధారణంగా ఎలాంటి భవన నిర్మాణాలు చేపట్టాలన్న సంబంధిత మున్సిపాలిటి, గ్రామపంచాయతీ నుంచి అనుమతి తప్పనిసరి. అలా అనుమతులు వచ్చాకనే నిర్మాణ పనులు ప్రారంభించాలి. కానీ అవన్నీ మాకెందుకు అనే ధోరణిలో ఓ విద్యాసంస్థ ఇటీవల నూతనంగా నిర్మించిన భవనానికి ఇల్లందు మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేవనే పక్కా సమాచారం. సదరు విద్యాసంస్థ నిర్వాహకులు టీ%-%పాస్ లో భవన నిర్మాణ అనుమతుల కోసం మున్సిపల్ అధికారులకు దరఖాస్తు చేయగా, భవన నిర్మాణం చేపట్టిన స్థలం పూర్తిగా ప్రభుత్వ స్థలం అయినందున అనుమతి ఇవ్వకుండా తిరస్కరించినట్లు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో ఇలా అనుమతులు లేకుండా ఎన్నో భవన నిర్మాణాలు జరిగినట్టు సమాచారం. ప్రభుత్వం స్థలంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే సంబంధిత శాఖ అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఇంటి అనుమతులు ఆలస్యమై పనులు ప్రారంభిస్తే అఘామేఘాల మీద చర్యలు తీసుకునే అధికారులు, బడాబాబులు ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో భవన నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల తీరు పట్ల పలువురు ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనలు ఒకేలా ఉండడం సహజమే. కానీ పట్టణంలో ఈ మధ్య కాలంలో జరిగిన ఓ విద్యాసంస్థకు చెందిన భవన నిర్మాణ విషయాన్ని ఆలోచిస్తే నిబంధనలు పలు రకాలుగా ఉ ంటాయా అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన ఆ విద్యాసంస్థకు చెందిన భవనంపై అధికారులు ఏమైనా చర్యలు తీసుకుంటారా లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పట్టణంలోని ఓ ప్రభుత్వ స్థలంలో జరిగిన విద్యాసంస్థ భవన నిర్మాణంపై ఉన్నతాధికారులు జర దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారి



వివరణ కోరగా భవన నిర్మాణం కోసం విద్యాసంస్థ యాజమాన్యం టి%-%పాస్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణ అనుమతుల కోసం మున్సిపాలిటీకి రుసుం సైతం చెల్లించినట్లు పేర్కొన్నారు. కానీ ఆ ప్రాంతం ప్రభుత్వ స్థలం కావడంతో అనుమతులను నిరాకరించామన్నారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణాన్ని చేపట్టిన ఆ విద్యాసంస్థకు మున్సిపల్ చట్టం ప్రకారం పెనాల్టీ విధించడం జరుగుతుందనిఅధికారి తెలిపారు.

## డ్యూటీ మీట్లో బ్రోంజ్ మెడల్ సాధించిన ఎస్సై స్వప్న

చంద్రుగొండ ,అక్టోబర్ 20, ప్రజా జ్యోతి: హైదరాబాదులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన డ్యూటీ మీట్లో చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న బ్రోంజ్ మెడల్ సాధించారు. హైదరాబాద్ సిపి అవినాష్ మెహందీ చేతుల మీదుగా అవార్డును






అందుకున్నారు. ఆమె ప్రతిభను గుర్తించిన అధికారులు జాతీయస్థాయి మీట్ కు ఎంపిక చేశారు. త్వరలో జార ండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## కన్నులపండువగా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం, అక్టోబర్ 20 ప్రజాజ్యోతి : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు



జరిపారు అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోకంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## ఆటో డ్రైవర్ కు ఆర్థిక సాయం

ఇల్లందు, అక్టోబర్ 20, ప్రజాజ్యోతి: మండలంలోని 21 పిట్ ఏరియాకు చెందిన ఆటో డ్రైవర్ కండె సాంబమూర్తి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ఆదివారం అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు పల్లెర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆటో డ్రైవర్ సాంబమూర్తి ఆరోగ్యం



బాగాలేదని వైద్యులను సంప్రదించగా షుగర్ వ్యాధి అధికమై కాలు తీసివేయాలని లేనిపక్షంలో ప్రాణహాని ఉందని తెలిపారన్నారు. ఇట్టి విషయాన్ని స్థానిక న్యాయవాది ఉమామహేశ్వరరావు ద్వారా తెలుసుకొని తమ అమ్మ పబ్లిక్ చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం చేసినట్టు పేర్కొన్నారు. గతంలో సైతం ఎంతో మందికి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంతో మందికి తమకు తోచిన సాయం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ పబ్లిక్ చారిట్రబుల్ ట్రస్ట్ సెక్రటరీ తేలుకుంట్ల రజినీకాంత్, ట్రెజరర్ పాబోలు మణి కిరణ్, సభ్యులు యెలుగూరి నగేష్ కుమార్, దివ్వెల రమేష్, గౌరిశెట్టి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కిడితో నిమ్మల

బూర్గంపాడు, అక్టోబర్ 20, ప్రజాజ్యోతి : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన ప్రెసిడెంట్ అభ్యర్థి జక్కిడి శివచరణ్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్ లోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన మేరకు కృషి చేశానని మండలంలో ఎక్కువ యువత సభ్యత్వాలు నమోదు చేసినట్లు ఆయనకు తెలిపారు



## ఎమ్మెల్యే పాయం చొరవతో బీటీ రోడ్డుకు నిధులు మంజూరు

బూర్గంపాడు, అక్టోబర్ 20, ప్రజాజ్యోతి: బూర్గంపహాడ్ గౌతమీపురం కాలనీ ముత్యాలమ్మ గుడి నుండి సోంపల్లి జెడ్పీ రోడ్ వరకు సుమారు కోటి రూపాయల వ్యయంతో 1.5 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికై పినపాక శాసనసభ్యులు పాయం



వెంకటేశ్వర్లు నిధులు మంజూరు చేయించడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇటీవల రైతులు, ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ను కలిసి సమస్యను వివరించగా అందుకు స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కార్మికుల హక్కుల చట్టాలను కాలరాస్తున్న పరిశ్రమ యజమాన్యాలు

- ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల జీవితాలు మారడం లేదని పలువురికి కార్మికుల ఆవేదన
- స్థానికులకు పరిశ్రమలలో దక్కని ఉపాధి
- ఇతర రాష్ట్రాల కార్మికులతో తక్కువ కూలీలకే శ్రమ దోపిడీ చేస్తున్న పరిశ్రమ యజమాన్యాలు
- స్థానికుల కాంట్రాక్టర్లను పోల్చుకుంటే ఇతర రాష్ట్రాల వారే ఎక్కువ కాంట్రాక్టర్లుగా పని చేస్తున్నారు
- మరికొన్ని పరిశ్రమలలో ఈఎస్ఐపిఎఫ్ లేక కార్మికులకు తప్పని ఇబ్బందులు
- కార్మికులతో 12 గంటల సమ దోపిడీ చేయిస్తున్న పరిశ్రమలు



**మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలో సుమారు 100కు పైగానే పరిశ్రమలు ఉన్నాయి. కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కూచారం, ఈ గ్రామ శివారులలో ప్రైవేటు పరిశ్రమలతో పాటు టి జి ఐ ఐ సి ప్రభుత్వం భారీగా పరిశ్రమలు ఏర్పాటు చేసిన స్థానికులకు మాత్రం ఉపాధి లేకుండా పోయింది.ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారిని కార్మికులుగా పరిశ్రమల వద్ద నే ఉండి పలు పరిశ్రమలలో 12 గంటల పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులతో సమ దోపిడి చేసుకొని పరిశ్రమ యజమాన్యాలు కార్మికుల చట్టాలకు విరుద్ధంగా జీతాలు ఇస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. ఏ పరిశ్రమలు చూసిన స్థానికులకు ఉపాధి లేదంటూ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ ఉపాధి లేకుండా పోతుంది.**

మనోహరాబాద్, అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి )

ఉంటే ఇతర రాష్ట్రాల నుంచి పాస్పోర్ట్ బ్రోకర్ల ప్రతి కంపెనీలో ఇతర రాష్ట్రాల వారే కాంట్రాక్టర్లుగా ఉన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో ప్రజలను తీసుకొచ్చి పరిశ్రమలలో పని చేయించుకొని అడ్డదారిలో కార్మికుల డబ్బులు మింగేస్తున్నారు అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 8 గంటల పని చేయించుకోవలసిన పరిశ్రమయజమాన్యాలు కార్మికులతో సమ దోపిడీ చేయిస్తున్నారని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. స్థానికులకు ఉపాధి కల్పిస్తే కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నారని పరిశ్రమ యజమాన్యులను నిలదీస్తారని భయంతో స్థానికులకు పరిశ్రమలలో చోటు దాకడం లేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.ఇతర రాష్ట్రాల కార్మికులతో తక్కువ జీతాలతో ఈఎస్ఐపిఎఫ్ లేకుండా ఇష్టారాజ్యంగా కార్మికుల చట్టాలను ఉల్లంఘిస్తూ పరిశ్రమ యజమాన్యాలు వ్యవహరిస్తున్నారు. గ్రామ శివారులో ఉన్న పరిశ్రమలు స్థానికులకే ఉపాధి దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల జీవితాలు మార్చలేవు అని మరికొన్ని పరిశ్రమలు మే డే పాటించకుండా కార్మికులతో సమ దోపిడి చేసి పరిశ్రమ యజమాన్యాలు కాలయాపన చేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఝార ండ్‌లో బీజేపీ తొలి జాబితా విడుదల

ఝార ండ్ రాష్ట్రంలో త్వరలోనే జరగనునన్న శాసనసభ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ తొలి జాబితాను విడుదల చేసింది. ఈ మేరకు 66 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను ప్రకటించింది. బీజేపీలో ఇటీవలే చేరిన ఝార ండ్ మాజీ ముఖ్యమంత్రి చంపయీ సోరెన్‌తో పాటు ఝార ండ్ రాష్ట్ర అధ్యక్షుడు బాబులాల్ మరాండీలకు తొలి జాబితాలోనే చోటు దక్కింది. ధన్వార్ నుంచి బాబులాల్, సరైకేలా నుంచి చంపయీ సోరెన్ పోటీ చేయాలని పార్టీ నిర్ణయించింది.మరోవైపు ఝార ండ్ సీఎం హేమంత్ సోరెన్ వదిన సీతా సోరెన్ సైతం ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ఆమెకు జమ్తారా స్థానాన్ని కేటాయించారు. ఝార ండ్‌లోని 81 నియోజకవర్గాలకు గానూ 68 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. ఇక మిగిలిన సీట్లను మాత్రం మిత్ర పక్షాలకు కేటాయించింది. దీంతో 13 అసెంబ్లీ స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించినట్లైంది.




## జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం
# టీడబ్ల్యూజేఎఫ్

-సమస్యలపై పోరాటం తప్పదు
-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
-టీడబ్ల్యూజేఎఫ్ చేరిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జర్నలిస్టులు

జెన్నారం,అక్టోబర్ 20 ( ప్రజా జ్యోతి )

అక్టోబర్ 20: సమాజంలో భాద్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ హక్కుల కోసం జాగృతమై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.







ఆదివారం జెన్నారంలోని పీఆర్ టీయూ భవన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని అన్నారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ సమాజంలో తమకంటూ స్థానం పొందాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి పది మాసాలు గడిచినా ఇంత వరకు పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనని అన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ గుడిగ రఘు, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, బిక్షపతి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేశ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.







## గ్రూపు-1 పరీక్షల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి మొండి వైఖరి

గ్రూపు-1 పరీక్షల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరి మంచిది కాదని. తక్షణమే పరీక్షలు వాయిదా వేయాలని. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రూప్-1 వాయిదాపై. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో%ా% బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో కృష్ణయ్య పాల్గొన్నారు. గ్రూపు-1 పరీక్షలలో బీసీ, ఎస్సి, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని%ా% రిజర్వేషన్ల అమలులో అక్రమాలు జరిగాయని ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. జీవో నెంబర్ 29 ఎత్తివేసి ఈ కులాలకు న్యాయం చేయాలని.గత 15రోజులుగా నిరుద్యోగులు ఉద్యమాలు చేస్తుంటే%ా% రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడమే కాకుండా లాఠీ చార్జీ చేయడం అన్యాయమన్నారు.ఈ పరీక్షల విషయంలో నెలల క్రితమే ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశామని.కానీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ కులాలకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు రావద్దనే కుట్రతోనే తప్పులను సరి చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. జీవో 29 తప్పని దేశమంతా గగ్గోలు పెడుతుంటే%ా% ముఖ్యమంత్రి, అధికారులు వితండవాదం చేస్తూ అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. 29జీవో రద్దు చేయకపోతే జాతీయ బీసీ కమిషన్, ఎస్సి కమిషన్ కు పిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ట పోకుండా%ా% తప్పులను సరిదిద్ది పరీక్షలు నిర్వహించాలని%ా% లేనిపక్షంలో నిరుద్యోగులు ఆగ్రహానికి గురికాక తప్పదని కృష్ణయ్య హెచ్చరించారు. సాయంత్రంలోపు గ్రూప్-1 పరీక్ష రద్దు చేయకపోతే%ా% రేపు పెద్ద ఎత్తున నిరుద్యోగులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని%ా% నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ హెచ్చరించారు.










Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967